# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





అంతర్జాతీయ త్రో బాల్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య విద్యార్థి ప్రతిభ


అనంతపురము | సంపుటి:02 | సంచిక:128 | శనివారం | జనవరి 04, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Kakinada, Eluru ,Kadapa,Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




# రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలి

**-విజన్ - 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం : సీఎం చంద్రబాబు**

**-విజయవాడలోని సచ్చిదానంద ఆశ్రమానికి వెళ్లిన చంద్రబాబు**

**-ఆశీర్వచనాలు పలికిన గణపతి సచ్చిదానంద స్వామి**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఉమ్మడి రాష్ట్రంలో విజన్ - 2020 అని ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారని.. కానీ, ఆ విజన్ ఫలితాలు నేడు అందరికీ కనిపిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంకు గణపతి సచ్చిదానంద స్వామి ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అనంతరం మాట్లాడారు. సమాజహితం కోసమే సచ్చిదానంద పని చేస్తున్నారని కొనియాడారు. 'స్వామీజీని దర్శించు కోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో వెనకడుగు వేసేదే లేదు. ఆ భగవంతుడి ఆశీస్సులు కూడా మనకు తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలి. పేదరికం పూర్తిగా పోవాలి. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం.' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## చంద్రబాబు ఒక కర్మయోగి..

**ఆయన అనుకున్నది నిర్విఘ్నంగా జరుగుతుంది: గణపతి సచ్చిదానంద**

2

# పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధికి బాటలు

2

**-7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**-గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పైనా రివ్యూ**

## అందరికీ స్ఫూర్తి.. సావిత్రిబాయి పూలే

-తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవ చేశారు

-మహిళల కోసం గళమెత్తిన ఉద్యమకారిణి

-సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ నివాళి



2






# ఓసాయి కసాయి రేషన్ రైస్ దోచేయ్

**-కూటమి ప్రభుత్వంలోను ఆగని అక్రమ రవాణా**

**-రేషన్ రైస్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో పెకలించి వేస్తామంటుంటే..**

**-ఏలూరు జిల్లాలో అధికారులుకు పట్టని వైనం..**


**-విజిలెన్స్ ఎస్పీనే వ్యాపారం చేసుకోమన్నాడటా**

**-ఎస్పీని వివరణ కోరినా చర్యలు సూన్యం..**

**-సివిల్ సప్లైడి.ఎస్.ఒ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదేమో..**

**-ఈ డాన్ల అంతం చూడాలంటే పవన్ కళ్యాణ్ రావాలేమో..**

**-ఇతగాడి మామ మామూలోడు కాదట**



ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు:

గత సంవత్సర కాలంగా అజ్ఞాతంలో ఉన్న ఏలూరు ఒకటవ పట్టణానికి చెందిన కసాయి అనే వ్యక్తి ఏలూరు జిల్లాలో అనేక ప్రాంతాల నుండి పేదవారికి చెందిన రేషన్ రైస్ ను అక్రమమార్గంలో ధనార్జనే ధ్యేయంగా కాకినాడ, మండపేట,ఈతకోట,నల్లజర్లకు సరఫరా చేస్తూ ప్రతి నెల 100 నుండి 200 టన్నులు వరకు ఎగుమతి చేస్తూ తనని ఎవరు ఏం చేయలేరంటూ ఇతగాడి మామ మామూలోడు కాదంటూ

మిగతా 2లో

# కర్ణాటకలో ఏపీ మంత్రుల బృందం పర్యటన..





బెంగళూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ నేడు బెంగళూరులో పర్యటించింది. ఈ కమిటీలో సభ్యు లైన ఏపీ మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, వంగలపూడి అనిత, సంధ్యారాణిలు కర్ణాటక ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.కర్నాటక మంత్రులు, అధికారులతో ఈ పథకం అమలు జరుగుతున్న తీరును సబ్ కమిటీ తెలుసుకుంది. బెంగళూరులో ప్రధాన డిపోలను కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఏపీలో మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై కర్ణాటకలో అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.దీనిపై కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి గారిని సహా కర్ణాటక ఆర్టీసీ అధికారులతో చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ ఉగాది నుంచి ఎపిలో ఉచిత బస్సు పథకం అమలు చేయాలనే లక్ష్యంతో ఎపి రవాణ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సారధ్యంలో ఏర్పాటైన సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్న తాను, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి,ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేతో కలిసి ఈ పథకం అమలు చేయడంపై కసరత్తు చేస్తున్నామన్నారు.కర్ణాటకలో మహిళా ప్రయాణికులకు కలుగుతున్న సౌకర్యం, లబ్ధి గురించి కర్ణాటక బస్సుల్లో ప్రయాణం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ఇక నేటి సాయంత్రం కర్నాటక సిఎం సీఎం సిద్దరామయ్యను ఏపీ మంత్రుల బృందం కలిసి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ఆయన సూచనలు,సలహాలు స్వీకరించనుంది.

## విచారణకు రండి – కెటిఆర్ కు ఎసిబి నోటీస్

2

# బుడమేరు వరదలు పునరావృతం కాకుండా పట్టిష్ట చర్యలు

**-గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు నష్టపోయారు**

**-బుడమేరు పునర్నిర్మాణానికి అధికారులతో కలసి ప్రణాళికలు సిద్ధం**

**-గత ప్రభుత్వం బుడమేరుకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు**

**-రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, నిమ్మల రామానాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

బుడమేరు వరద నియంత్రణ పై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్ లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ, లు ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వ రావు లతో పాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమగ్ర నివేదిక అందించేందుకు ఆయా శాఖల అధికారులతో బుడమేరుపై సమగ్ర సమీక్ష చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరా వృత్తం కాకుండా, ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు ఇప్పటికే నాలుగుసార్లు బుడమేరు వరదలపై ముఖ్యమంత్రి



మిగతా 2లో

# రామచంద్రపురంలో సొసైటీల త్రీమెన్ కమిటీలో జనసేనకు అందని ద్రాక్షే!



**-2 సొసైటీలకు జనసేనకు ఏడు సొసైటీలేనా?**

**-అంతర్ మదనంలో నియోజక వర్గ జనసేన శ్రేణులు**

**-టిడిపిలో పైరవీలు చేస్తున్న నేతలు.. అసంతృప్తితో జన సైనికులు**

**-అమలాపురంలో 24 సొసైటీలకు 10 జనసేనకు కేటాయింపు?**

**-రామచంద్రపురంలో కొలిక్కి రాని త్రిమెన్ కమిటీలు**

**-14 జనసేన ఎంపీటీసీలు ఉన్న నియోజకవర్గానికి ఇదేం దుస్థితి**

**-రాష్ట్రంలోనే జనసేనకు మంచి గుర్తింపు ఉన్న నియోజకవర్గం పరిస్థితి ఇదేనా?**

**-గ్రామ స్థాయిలో సిద్ధం చేసిన జాబితాలో మార్పులకు ప్రయత్నాలు**

**-ఆరేళ్లుగా పీఏసీఎస్ లకు ఎన్నికలు లేకపోవడంతో పెరుగుతున్న ఆశావాహులు**

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

తాజాగా ప్రభుత్వం సొసైటీలకు త్రిమెన్ కమిటీలు నిర్వహిస్తున్నారన్న ప్రచారంతో రామచంద్రపురం నియోజకవర్గంలో కూటమి నేతలు మధ్య సాయోధ్య కుదరక ఇంకా కొలిక్కి రాసినట్లు సమాచారం. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీకి నాడు వైసిపి ప్రభుత్వాన్ని ఎదురోడ్డి పద్నాలుగు ఎంపీటీసీలతోపాటు పలు సర్పంచ్ పదవులు కైవసం చేసుకున్న ఘనత ఉంది. ఆవిషయంలో రాష్ట్ర స్థాయిలోనే జనసేన పార్టీ ఇక్కడ ప్రదమ స్థానంలో నిలిచింది. అలాంటి పరిస్థితి ఉన్న జనసేనకి ఇప్పుడు ఇక్కడ సొసైటీల పంపకంలో అందని ద్రాక్ష గానే ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. నియోజకవర్గంలో 32 సొసైటీలు ఉండగా జనసేనకు ఏడు సొసైటీలు కట్టబెట్టి మిగతా తెలుగుదేశం పార్టీ నేతలకు ఇచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగించడంతో జనసేన శ్రేణులు గుర్రుగా ఉన్నారు.

మిగతా 2లో



ప్రజాభూమి

## విచారణకు రండి.. కెటిఆర్ కు ఎసిబి నోటీస్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఫార్ములా ఈ-రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 6వ తేదీన విచారణకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. కేటీఆర్‌తో



పాటు ఈ కేసులో ఎ2, ఎ3 గా ఉన్న అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి , లకు కూడా నోటీసులు జారీ చేశారు. కేటీఆర్ విచారణ పూర్తయిన తర్వాత వారిని విచారించనున్నట్లు సమాచారం. ఇక ఇదే కేసులో కెటిఆర్ తో పాటు ఇద్దరు నిందితులను విచారణకు రావల్సిందిగా ఈడీ కూడా నోటీస్ లు అందజేసింది.

## రామచంద్రపురంలో సొసైటీల త్రీమెన్ కమిటీలో జనసేనకు అందని ద్రాక్షే!

మొదటిపేజీ తరువాయి

పైగా టిడిపి నేతలు పలువురు ఈవిషయంలో ఆదినాయకత్వం నుండి సిఫార్సులతో పైరవీలు చేస్తున్నారని సమాచారం. దీంతో జనసేన శ్రేణులు మరింత అసహనాన్ని గురవుతున్నారు. అమలాపురంలో 24 సొసైటీలుకు గాను జనసేన పార్టీకి 10 సొసైటీలు ఇస్తున్నట్లు సమాచారం .పక్క నియోజకవర్గానికి అలా ఇచ్చిన తమకు ఇలా చేయటం ఏంటని జనసేన శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలోన జనసేన పార్టీకి రామచంద్రపురం నియోజవర్గం మంచి పట్టు ఉంది. అలాగే గుర్తింపు ఉంది. ఆగుర్తింపుకు ఈరోజు ఇక్కడ ఏ విధమైన ఫలితం లేకుండా పోతుందని జనసేన శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ముగ్గురు సభ్యుల కమిటీలను (త్రిమెన్)ప్రభుత్వం నియమించ నున్న తాజా పరిస్థితిలో ఆపదవులు ఆశించే వారి సంఖ్య బారీగానేఉంది . ఇప్పటికే కూటమి నాయకులు ఆయా సొసైటీల పరిధిలో అర్హుల జాబితాలను సేకరిస్తుండటంతో త్రిమెన్ కమిటీలను నియమించే పనిలో నిమగ్నమై ఉన్నారు.ఇప్పటికే పదవుల కోసం ఎదురు చూస్తున్న నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసుకోవడం కనిపిస్తోంది. తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య సొసైటీల పంపకాలక చర్చలు ఊపందు కున్నా సఖ్యత మాత్రం నేటికీ కుదరక ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.మరో పక్క ప్రభుత్వం సొసైటీల పర్సన్ ఇన్ ఛార్జిలను మరో ఆరు నెలలు కొనసాగిస్తూ గత నెల 20న ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలు నియమిస్తే ఈ ఉత్తర్వులు రద్దు అవడం ఖాయం . వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2018 నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీకి అధికారులు ఇచ్చింది. కమిటీలో చైర్మన్, ఇద్దరు సభ్యులు వున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పదవీ కాలాన్ని పొడిగిస్తూ అయిదు సంవత్సరాలు అప్పట్లో గడిపేసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం పర్సన్ ఇన్ ఛార్జిలకు అధికారులు ఇచ్చింది. గత నెల 21తో వారి గడువు పూర్తి కావడంతో మరో ఆరు నెలలు వారినే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.. ఇదిలా వుండగా సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఏక పక్ష విజయాలతో ఊపు మీద వున్న కూటమి ప్రభుత్వం అదే విధంగా సొసైటీలకూ ఎన్నికలు నిర్వహిస్తుందని అంతా భావించారు. నీటి సంఘాల ఎన్నికలను లైట్ గా తీసుకున్న వైకాపా సొసైటీ ఎన్నికలలో పోటీ చేసే అవకాశాలు కూడా కనిపించాయి. కాని ఈలోగా గత ప్రభుత్వం తరహాలోనే సొసైటీలకు త్రిమెన్ కమిటీలను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు కార్యకర్తల స్థాయిలో ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే కూటమి నేతలు సొసైటీలకు పంపకాలు ప్రక్రియ మొదలెట్టారు.కానివారిమధ్య సఖ్యత కుదరక ఇంకా కొలిక్కి రాలేదు దీనికి అనుగుణంగా ఆయా సొసైటీల పరిధిలో ఆరులైన కార్యకర్తలు, నాయకుల జాబితాలను ఆటు తెలుగుదేశం, ఇటు జనసేన నాయకులు మల్ల గుల్లలు పడుతున్నారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా సర్కారు పట్టించుకున్నట్టు లేదు. సొసైటీ కమిటీలో పదవి ఆశించేవారి నుంచి వారి అర్థతలు, వారికి పీఏసీఎస్ లో సభ్యత్వం వుందా. వారికి సొసైటీలో రుణం వుందా. రుణం ఎగవేత వుందా, వంటి వివరాలు సేకరిస్తున్నారు. సొసైటీ నిబంధన ప్రకారం రిజర్వేషన్లు లేకున్నా సామాజిక న్యాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. కాని ఇప్పటికే సొసైటీలకు అధ్యక్ష పదవికి ఆశించిన వారిలో కొందరికి అర్హత లేకపోవడంతో దిక్కు దిక్కులు చూస్తూ మరో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గాల పరిధిలో ఆయా ఇన్ ఛార్జీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సమన్వయం చేసుకుని జాబితాలను సేకరిస్తున్నారు. అదే సమయంలో కూటమి పార్టీలు తమ వాటాల కోసం ఇప్పటికే సమావేశాలు నిర్వహిం చారు. ఇదిలా వుండగా ఇప్పటి వరకూ త్రిమెన్ కమిటీల పాలనలో వున్న కొన్ని సొసైటీల్లో అక్రమాలు జరిగినట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. పార్టీల బ్యానర్ పై నియమించబడుతున్న కమిటీలు రైతులను పట్టించుకోక క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు పెడుతున్నట్లూ ఆరోపణలు వున్నాయి.

సొసైటీల బకాయిల వసూళ్లలోనూ చాలా సొసైటీలు ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టే వున్నాయని సమాచారం. ఏదిఏమైన రామచంద్రపురం నియోజవర్గంలో మాత్రం జనసేన పార్టీకి 7 సొసైటీలు కేటాయించడంపట్ల జనసేన పార్టీలో నేతలకు, శ్రేణులకు సైతం రుచించడంలేదు. ఇప్పటికైనా జనసేనకు మరిన్ని సొసైటీలు కేటాయించాలని పత్రిక ముఖంగా పలువురు కోరుతున్నారు.

## చంద్రబాబు ఒక కర్మయోగి..

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి మాట్లాడారు. చంద్ర బాబు ఒక కర్మ యోగి అని అభివర్ణించారు. ఆయన అనుకున్న పనులు నిర్విఘ్నంగా జరుగుతాయని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ స్వర్ణాంధ్ర కావడం తథ్యమని అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆయనకు దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. "చంద్రబాబు వంటి కర్మయోగిని ఆ భగవంతుడు మనకు మళ్లీ తీసుకువచ్చి ఇచ్చాడు. అమ్మవారు ఆయన తో ఏమేం చేయించాలనుకుందో, అవన్నీ జనసహకారంతో, పరమాత్మ యొక్క వాతావరణ సహకారంతో ఎలాంటి ఆటం కాలు లేకుండా జరుగుతాయి.

నిస్వార్థమైన సేవలు అందించేలా చంద్రబాబుకు, ఆయన మంత్రి వర్గానికి మంచి శక్తిని, ఆత్మస్థైర్యాన్ని ప్రసా దించాలని జగన్మాత అయిన గీతా మాతను ప్రార్థిస్తున్నాం" అని సచ్చిదానంద స్వామి వివరించారు.ఏపీని అభివృద్ధి పథంలో నడిపించ డానికి చంద్రబాబు ఒక్కో కార్యక్రమం చేసుకుంటూ వెళుతున్నారని, ఆయనకు కొంచెం సమయం ఇవ్వాలని అన్నారు. చెడు చేయాలంటే ఎంతో సమయం పట్టదని, వెంటనే చేసేయొచ్చని... కానీ మంచి పనులు చేయాలంటే సమయం పడుతుందని వ్యాఖ్యానించారు.

ఈ విష యాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచిం చారు. ఇటీవలి వరకు మీ రాష్ట్రానికి రాజధాని ఏది అంటే ఏం చెప్పాలో అర్థమ య్యేది కాదని, కానీ ఇప్పుడు మళ్లీ మన రాష్ట్రా నికి రాజధాని వచ్చిందని గణపతి సచ్చి దా నంద హర్షం వ్యక్తం చేశారు. నా రాజధాని అమరావతి అని ఇప్పుడు గర్వంగా చెప్పుకోగలనని అన్నారు.

## పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధికి బాటలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేం దుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగు తున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజర య్యారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగ ర్, తుని-అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా... ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్వోసి తీసుకోవాల్సి ఉంది. శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయిం చారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా... అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి.

ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది. పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్దం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

## ఓసాయి,కసాయి రేషన్ రైస్ దోచేయ్

మొదటిపేజీ తరువాయి

తన మామే అసలు పెద్ద డాన్ అంటూ ప్రగడ్బాలు పలుకుతుంటే అధికార యంత్రాంగం ఆదమరిచి ఉంటోందని అక్కడ ఇక్కడ పుకార్లు షికార్లు చేస్తున్నాయి.*నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా?గత 5నెలలు క్రితం అజ్ఞాతం నుండి వెలుగులోకి వచ్చిన ఈ కసాయి రైస్ డాన్ నెల్లూరు పెద్దారెడ్డి తెలుసా?మా మామయ్య ఫ్రెండ్ అన్న చందాన ఆయన ఏలూరు విజిలెన్స్ ఎస్పీతో మాట్లాడి ఈ రైస్ వ్యాపారం చేసుకోమనట్లుగా చెప్పుకుంటూ తిరుగుతూ, ఎవరైనా రైస్ డంప్ చేసే ప్రాంతానికి వచ్చిన కన్నెత్తి చూసిన అంతు చూస్తా అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది.పవన్ రావాలేమో?ఓ పక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీజ్ ది షిప్ అన్నా కూడా ఇక్కడ మాత్రం నో సీజ్ నో కేస్ అంటా? మరోవైపు నాదెండ్ల మనోహర్ ఈ అక్రమ రైస్ వ్యాపారం పై అలుపెరగని పోరాటం చేస్తుంటే అవేమి పట్టనట్లుగా ఇక్కడ పనిచేసే కొంతమంది అధికారుల తీరు వారికి అనుకూలంగా ఉందేమోనని అనుమానం కలగకమానదు. ఇటువంటి అక్రమ వ్యాపారస్తులు కోసం, పనిచేయని కొంతమంది అధికారుల కోసం సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రావాలేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నన్నెవరూ ఆపలేరు?ప్రతి నెల ఒకటో తారీకు నుండి నచ్చినట్లుగా రేషన్ రైస్ అక్రమ వ్యాపారం చేస్తా ఎవరు ఆపుతారో చూస్తా?అంటున్న ఈ కసాయి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే నెల ప్రారంభంలో ఇప్పుడే రేషన్ రైస్ పంపిణీ చేయడం మొదలైంది కనుక జిల్లా సివిల్ సప్లైఅధికారులు కట్టుదిట్టంగా నిఘా ఉంచి ఇటువంటి చర్యలకు పాల్పడే వ్యక్తులు పట్ల కఠినంగా వ్యవహరించి పేదవారికి చెందిన రేషన్ రైస్ పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అందరికీ స్ఫూర్తి.. సావిత్రిబాయి పూలే

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేస్తూ .. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారం భించ డం అనేది అసామాన్య విషయమని అన్నారు. ఆనాటి ఆమె చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిందన్నారు.స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

## బుడమేరు వరదలు పునరావృతం కాకుండా పట్టిష్ట చర్యలు

మొదటిపేజీ తరువాయి

సూచనలకు అనుగు ణంగా సమీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా వరదల సమయంలో బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతోపాటు 40,000 క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునే విధంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.
సమీక్ష అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బుడమేరు నష్టాన్ని అందరం చూశామని, ఒక్కరోజే 50,000 క్యూసెక్కుల వరద నీరు రావడం, మూడు చోట్ల గండ్లు పడటం జరిగాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరదల నుంచి ప్రజలను గట్టెకించగలిగామన్నారు. భవిష్యత్ లో బుడ మేరు వరదల నుంచి ప్రజలను కాపాడేం దుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు దీనిపై సమగ్ర నివేదిక అందించేలా ఇరిగే షన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ కెపాసిటీ ప్రస్తుతం 17,500 క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కు అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. 2014-19 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ. 464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులకు సంబంధించి తట్ట మట్టిగాని, బస్తా సిమెంట్ పని గాని వేయలేదన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాపం ఫలితమే బుడమేరు ముంపుకు కారణమన్నారు. అంతేకాకుండా దానికి విజయవాడ నగర ప్రజలు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. 2014-19 కాలం లోనే ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్ కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రా నికి వెళ్లేలా ఉప్పుటేరు ను అభివృద్ధి చేస్తామ న్నారు. ఇదే అంశం మీద ఈ నెల 18న మరోసారి సమీక్ష చేస్తామన్నారు. మున్సి పల్ వ్యవహారాల శాఖ మంత్రి నారా యణ మాట్లాడుతూ బుడమేరు వరదల వల్ల విజయవాడ నగరంలోని 34 వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్య మంగా 5 లక్షల మంది 4 రోజులు నీళ్ళలోనే ఉండటం బాధాకరమన్నారు. ఆ సమ యంలో వారికి కనీసం రోజు వారీ అవసరాలకు కూడా నీరు అందని పరిస్థితి ఉంద న్నారు.
అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన స్ఫూర్తితో ప్రజలకు రోజుకు 20 నుంచి 30 లక్షల డ్రింకింగ్ వాటర్ బాటిళ్ళు పంపిణీ చేశామన్నారు. వాటర్ బాటిళ్ళ పంపిణీని కూడా కొద్దిమంది రాజకీయం చేసారన్నారు. అయితే మేము ప్రజలకు ఏది అవసరమో అదే అందించామన్నారు. గత ప్రభుత్వం బుడమేరు టెండర్లు రద్దు చేయకుండా ఉంటే విజయవాడకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బుడమేరు వరదలకు గత ప్రభుత్వమే కారణమన్నారు. మరోసారి జనవరి 18 న మూడు శాఖల అధికారులతో ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖలతో సమావేశం అవుతామన్నారు. భవిష్యత్తులో విజయవాడ నగరానికి వరద సమస్య లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేశామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద నియంత్రణ చర్యలు చేపట్టడం పై చర్చించామన్నారు. బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్నదానిపై కూడా ప్రధానంగా చర్చించామన్నారు. దీనిపై డిజాస్టర్ మేనేజ్మెంట్ తో కూడా చర్చించాల్సి ఉంద న్నారు. ఒక పక్క రాష్ట్ర ఖజానా కూడా ఖాళీ అయిన పరిస్థితి ఉందని అయితే గత ప్రభు త్వం సరైన ఫైనాన్స్ ప్లానింగ్ చేయకపోవడం వల్ల ఇబ్బందులున్నాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. బుడమేరు వరద నియంత్రణ కు సంబంధించి కేంద్రానికి నివేదించి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరతామన్నారు.




## పలాసలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాభూమి పలాస:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలాస ప్రయాంగంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిబాపూలే జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని బాలిక విద్యకు ఎనలేని కృషి చేశారని విద్యార్థులకు వివరించారు



## పలాస నుండి సోంపేట కి కార్గో ఎయిర్పోర్ట్

ప్రజాభూమి పలాస:

సోంపేట మండలంలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.ఇప్పటి వరకు పలాస లో అనుకున్న ఎయిర్ పోర్ట్కు అక్కడ రైతాంగం భూములు ఇవ్వటానికి నిరాకరిస్తూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ విషయంలో పలాస నుంచి సోంపేటకు మనసు మార్చింది.ఇందుకు అవసరమైన వెయ్యి ఎకరాలు భూమి సేకరణ కోసం అధికారులు బారువా, లక్కవరం, కొర్లం, పలాసపురం గ్రామాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను పరిశీలిస్తోంది.

అక్టోబర్,



# మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే కృషి

## - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రి బాయి పూలే... అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయత్యోంత్సవం సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయి పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తి అని అన్నారు. మహిళల విద్య కోసం సావిత్రబాయి చేసిన సేవలను గుర్తిస్తూ...ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలని కొనియాడారు. చివరి క్షణం వరకూ నమ్మిన సిద్ధాంతాల కోసం అలుపెరగని పోరాటం యోధురాలన్నారు. వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రభాయి పూలే అని, తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు. సావిత్రిభాయి పూలే పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, డైరెక్టర్లు శొంఠి శివరామప్రసాద్, శింగం వెంకన్న, వల్లూరి మధుసూదనరావు, టీడీపీ నాయకులు వేములకొండ శ్రీనివాసరావు, మరకా శ్రీనివాసయాదవ్, పేరేపి ఈశ్వరరావు, కత్తుల మణికంఠ, బడుగు తిరుపతిరావు, పిరియా సోమేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆందోళన ప్రభుత్వానికి జీడి పిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యానికి కనిపించడం లేదా...?

## 49 వ రోజుకు చేరిన జీడిపిక్కల కార్మికుల నిరసన

## సిఐటియు జిల్లా వర్క్ ఎగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు ఆరోపణ




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల కార్మికులు నిరసన శుక్రవారం 49 వ రోజుకు చేరుకుంది. కార్మికులు, యాజమాన్య ,ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోవడం జరిగిందని దీనికి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేవని దీనిపై అనుమతులు లేకుండా మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.పలుసార్లు అధికారులకు,నాయకులకు మొరపెట్టుకున్న వారిలో స్పందన ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కాపాడాలని ఉన్న పరిశ్రమను అవసరమైతే ప్రభుత్వం తీసుకొని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎ.వీరబాబు, గోవిందు,కృష్ణ రావు, ధర్మజీ,ఒ.దుర్గప్రసాద్, గోపి,లోవరాజు,శివ,జయలక్ష్మి, అన్నపూర్ణ, ఒ.దుర్గ,చంటి,శివాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే ఎస్ ఎస్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకాన్ని ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు చెప్పి తూచా తప్పకుండా కళాశాలకు ప్రతిరోజు పంపించాలని,విద్యార్థులు చదువులు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# గాండ్ల ఉద్యోగుల క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



ప్రజాభూమి, అనంతపురము

అఖిల గాండ్ల, తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షేమ సంఘం-ఆంధ్రప్రదేశ్ (ఏ జి టి యు పి ఎస్ ఎస్-ఏపీ) ఆంగ్ల సంవత్సర వార్షిక క్యాలెండర్-2025ను అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గురువారం రాత్రి ఆవిష్కరించారు. స్థానిక బెంగళూరు హైవే లో ఉన్న పార్లమెంట్ సభ్యులు నివాసంలో ఎంపీ పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గాండ్ల కులస్తులను సమైక్య మరుస్తూ క్యాలెండర్ ను రూపొందించి ఐక్యతను చాటడం అభినందనీయమని ఎంపీ అన్నారు. సంఘానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఏ జి టీ యూ పీ ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా సెక్రటరీ కే.పీ.కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు జీ నరసింహుడు, కోశాధికారి ఎస్. సూర్యనారాయణ, రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శి కె.విజయలక్ష్మి, రాష్ట్ర ప్రతినిధులు చిగిచెర్ల నాగరాజు, మల్లికార్జున, టీచర్ వెంకటరత్నమ్మ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పుల్లయ్య, జిల్లా శాఖ సభ్యుడు రమణ కుమార్ (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్), లెక్చరర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా శాఖ నాయకత్వానికి కమిటీ సభ్యులకు ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్ బాబు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు రాజా తదితరులు పాల్గొన్నారు.

# తన భూమికి క్రయవిక్రయాలకు అభ్యంతరాలు లేకుండా సవరణ చేయండి

## -బిజెపి నాయకులు అశోక్ కుమార్

ప్రజాభూమి, రాప్తాడు

రాప్తాడు గ్రామ పొలం సర్వేనెంబర్ 140 లో మూడు ఎకరాల భూమికి క్రయవిక్రయాలకు అభ్యంతరాలు లేకుండా సవరణలు చేసి ఇవ్వాలని శుక్రవారం తహసిల్దార్ విజయ కుమారికి బిజెపి నాయకులు అశోక్ కుమార్ వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నక్సలైట్లను జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునివ్వడంతో 6 మంది నక్సలైట్లు కలిసి ఆయుధాలతో ముఖ్యమంత్రి దగ్గర లొంగిపోయామని అప్పుడు పునరావాసం కింద జీవనం సాగించడానికి రాప్తాడు గ్రామ పొలం 140 సర్వే నెంబర్లు మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసిందని ఆనాటి నుండి సాగు చేసుకుంటూ, దాంట్లో కొబ్బరి చెట్లు పెంచుతూ ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 12 సంవత్సరాల తర్వాత ఈ భూమికి ఎన్ఓసి మంజూరు చేసేలా ప్రతిపాదనలు ఉన్నాయని 30 సంవత్సరాల నుండి ఇదే భూమిలో సాగు చేసుకుంటూ ఉంటున్నానని అశోక్ కుమార్ తెలియజేశారు అధికారులు పరిశీలించి అభ్యంతరాలు లేకుండా భూమిని ఫ్రీ ఓల్డ్ చేయాలని అధికారులను కోరారు .

# నూతన "ఉత్సాహంతో ఉత్తమ సేవలందించండి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పనిచేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.

ఏపీ ఎన్‌జీజీవో ఎన్టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో ఉద్యోగులది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభివృద్ధిలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికను విడుదల చేసిన నేపథ్యంలో ప్రణాళికలోని లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు.జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ జిల్లా ఉద్యోగులు ముందుంటారన్నారు. ప్రగతి విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచారణతో కృషిచేస్తున్నారని.. ఆయన సారథ్యంలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, ఆర్.శ్రీనివాస్, ఎం.గోపాల కృష్ణ, బీవీ రమణ, కె.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాస్, పి.రాజశేఖర్, సీహెచ్ మధుసూధన రావు, ఎస్కే ఖాసిం సాహెబ్, వీవీ ప్రసాద్, టి.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం వెంట పరుగులు తీయాలి

**-జిల్లాస్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అవార్డు సాధించాలి.**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

ప్రజాభూమి, రాప్తాడు







విద్యార్థులు విజయం వెంట పరుగులు తీయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడు లోని ఏపీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025 లో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పరిటాల సునీత,ఎంపీ అంబికా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు విజయం వెంట పరుగులు తీయాలన్నారు.కృషి,పట్టుదల, దీక్ష ,క్రమశిక్షణ, వివిధ అంశాలపై సంపూర్ణ అవగాహనకల్గి ఉండాలన్నారు. జీవితంలో విజయం సాధించాలంటే ఎన్నో అంశాలు ఇమిడి ఉంటాయన్నారు. విజయవెంట విద్యార్థులు పరుగులు తీయాల్సి ఉంటుందని, అయితే అదే సమయంలో అపజయం పాలైతే నిరాశ పడకుండా మరింత ఉత్సాహంతో లోటుపాట్లను గుర్తించి వాటిని సరిచేసుకొని ముందుకెళ్లాలని అన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపకల్పన చేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారన్నారు. ఇందుకోసం వారు ఎంతో కృషి చేస్తారని, పాఠ్యపుస్తకాలలోనే కాకుండా అంతర్జాలం, ఇతర మార్గాలలోతాము ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టులను రూపకల్పన చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఇందుకు సంబంధిత ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. విద్యార్థులకు టీచర్ల ప్రోత్సాహం ఉంటే వారిలో నూతన ఉత్తేజం కలిగి మరిన్ని విజయాలు సాధించేందుకు సంసిద్ధులుగా ఉంటారన్నారు. ప్రస్తుతం వివిధప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులన్ని బాగున్నాయన్నారు. ఈ పరిసరాలు చూస్తుంటే తనకు తన చిన్ననాటి పాఠశాలలో పాల్గొన్న రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనపై తమ అనుభవాలను వివరిస్తూ జి.గంగోత్రి, పి.వాణి, వేణు భాస్కర్ లు ప్రసంగించిన తీరును జిల్లా కలెక్టర్ ముగ్ధులై వారిని అభినందించారు.

- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ, ఓటమి, గెలుపులు సహజమని, ఏది ఏమైనా ధీమాగా ముందుకు సాగాలని ఆమె సూచించారు. జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆరు మంది గెలుపొందడం అంత ఆషామాషీ విషయం కాదన్నారు. ప్రస్తుతం తమ పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులుకోరుకుంటున్నారని ప్రస్తుత విద్యార్థులకు తాము తింటున్న ఆహారం ఎలా తయారవుతున్నాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా నేటి జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు లక్ష రూపాయలు విరాళాన్ని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా వ్యక్తిగత, బృంద,ఉపాధ్యాయుల ప్రదర్శనల విభాగాలలో గెలుపొందిన విజేతలకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ విజయకుమారి, ఎంఈఓ మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజాదేవి, జిల్లా వైజ్ఞానిక అధికారి బాలమురళి, జ్యూరీ మెంబర్లు పి ఎల్ ఎన్ ప్రసాద్, రఘురాం, డిప్యూటీ డిఈఓ శ్రీనివాస్ మండల కన్వీనర్ పంపు కొండప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బాలికా విద్యను ప్రోత్సహించాలి-ఘనంగా సావిత్రిబాయికి నివాళి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



సావిత్రి బాయి పూలే లాంటి గొప్ప సంఘ సంస్కర్త జననంతో భారతదేశంలో బాలికా విద్యకు అంకురార్పణ జరిగిందని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్ పేర్కొన్నారు. అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వాలు బాలికా విద్యను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా, ఎస్.ఎఫ్.ఐ అధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ఆధ్వర్యంలో పట్టణంలోని కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా పార్కులో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య కమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలు బాగుండాలనే సంకల్పంతో పేదల కోసం సావిత్రిబాయి పూలే 'సత్య సోదక సమాన్' ఏర్పాటు చేశారన్నారు. బాలికలు, మహిళల విద్య కోసం అప్పట్లో ఆమె అనేక అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో అవమానాలను ఆమె భరిస్తూ బాలిక విద్యను ఓ సామాజిక బాధ్యతగా తీసుకుని పాఠశాల ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాయుడు, సరస్వతి, జ్యోతి, గంగమ్మ, అనిత, శశికళ, ఆది లక్ష్మమ్మ, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు అరుణమ్మ, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నాగమణి, ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగమ్మలు పాల్గొన్నారు. ఎస్ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాబావలి మాట్లాడుతూ, సావిత్రిబాయి బహుజన జీవితాలను ఎలా ప్రభావితం చేసిందో, ఎలా ఆదర్శమూర్తిగా నిలబడిందో వివరించారు. సమాజంలో ' స్త్రీ విముక్తికై పోరాడిన ధీశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ఎస్ అధికారి రాజన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు హసేన్, ఆఫ్రీద్, విశ్వనాథ్, నరసింహమూర్తి, హుస్సేన్, ఇంతియాజ్, మంజునాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆబాద్ పేటలోని బిఎస్పి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు శ్రీరాములు, దాసరి ఈశ్వరయ్య, నాజీమ్ భాష, హరికుమార్, క్రిష్ణప్ప, బందారు లక్ష్మీనారాయణ, గంగాధర్, ప్రకాష్, యోగానంద్, నారాయణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో...

పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి అందరు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సత్యశోధక్ సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు వ్య తిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల విద్య కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అభ్యుదయ పథంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు డాక్టర్ యశోదాదేవి, రవినాయక్, పార్వతి, సరస్వతి, భోజప్ప, సుబ్బరాయుడు, అశ్వర్థప్ప, కళావతి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, అద్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# యువతీ యువకులు క్రీడలలో రాణించాలి పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం




యువతీ యువకులు క్రీడలలో రాణించాలని పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, అనంతపురం ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సాహంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ, గౌరవ అతిథులుగా శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రమేష్ బాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి జెస్సి, ఇటుకల పల్లి ఎస్ఐ విజయ్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్చార్జి జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత క్రీడాలలో రాణించాలని పేర్కొన్నారు. క్రీడల ద్వారానే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇటువంటి క్రీడల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. అలాగే క్రీడలలో గెలుపు ఓటములు సహజమే కాబట్టి అందరూ సమానంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలో భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం అయినప్పటికీ అంతర్జాతీయ క్రీడలలో మాత్రం చాలా వెనుకబడి ఉందని, కావున ప్రతి ఒక్కరూ పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. మన యువత క్రీడలలో ముందు ఉంటూ మన జిల్లాకు రాష్ట్ర మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడల ద్వారా మంచి పేరు తీసుకుని రావాలని పేర్కొన్నారు. అలాగే యువత చదువుతోపాటు క్రీడలలో మంచిగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యువతకు కబ్బడ్డి, వాలి బాల్, కోకో, క్రీడలను నిర్వహించడం జరిగింది. మహిళలకు నిర్వహించినటువటి ఖోఖో పోటీల్లో మొదటి బహుమతి ఝాన్సి లక్ష్మి బాయి టీమ్, ద్వితీయ బహుమతి రుద్రమ దేవి రెండవ టీమ్ గెలుపొందాయి. అలాగే కబ్బడిలో మొదటి బహుమతి వివేకానంద టీమ్, ద్వితీయ బహుమతి చిత్రావతి టీమ్ గెలుపొందాయి. అలాగే వాలీబాల్ నందు మొదటి బహుమతి చిత్రావతి టీమ్, ద్వితీయ బహుమతి తుంగభద్ర టీమ్ గెలుపొందాయి. గెలుపొందిన యువతకు ట్రోఫీలు, మెడల్స్ కేంద్ర ప్రభుత్వం జారీ చేయబడిన ప్రశంసాపత్రాలను ఎంపీ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిఫరిలు దాదవలి, రాఘవేంద్ర, త్రిలోక్, సింహాద్రి, రాజారెడ్డి, మరియు ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, ఆఫీస్ సిబ్బంది జయ మారుతి, సాయినాథ్, మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు

# ఏజెన్సీలో కోడిపందాలకు రెడీ అవుతున్న బర్లు పుంజులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సంక్రాంతి పుష్కరించుకొని ఏజెన్సీ ప్రాంతంలో సంప్రదాయపద్ధంగా కోడిపందాలు ఆడుకోవడం ఏజెన్సీ వాసుల ఆచార వ్యవహారాలు. అందుకుగాను ఏజెన్సీలోని పందాల రాయుళ్లు రకరకాల పుంజులకు తర్ఫీదిస్తూ తయారు చేస్తున్నారు. ఏ పుంజు చూసిన, ఏ కోడి చూసిన, కనీసంలో కనీసం 3000 దగ్గరనుంచి 30 వేల రూపాయల వరకు పలుకుతుంది. అందుకుగాను గత మూడు మాసాల నుంచి వివిధ రకాల జాతుల పుంజులను ఎంపిక చేసుకుని నీళ్ళల్లో వీదటం, ఎగుర్లను చూడటం, వారిలో చూడడంతో పాటు, రకరకాల దానాతో తరిఫీదిస్తున్నారు. పోలవరం నియోజకవర్గం పండుగకు మరో పది రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఇప్పటి నుంచే కోడి పందాలు చూసే వారితో పాటు.. నిర్వహించేవారు.. పందాలు కాసేవారు కూడా ఉ త్సుకతతో నిరీక్షిస్తున్నారు. సంక్రాంతి వస్తుందంటే సొంతూరుకు ఎప్పుడు వెళదామా... కోడి పందాలు ఎప్పుడు జరుగుతాయా అని పలువురు ఎదురుచూస్తుంటారు. సంక్రాంతి పండుగ సంస్కృతిలో కోడి పందాలు భాగమయ్యాయి. పండుగ మూడు రోజులు పందెంరాయుళ్ల హడావుడి అంతాఇంతా కాదు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో కోడి పందాలకు సన్నద్ధమవుతున్నారు. వివిధ రకాల జాతుల కోడిపుంజులను లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు. అదే స్థాయిలో వాటికి బలవర్ధకమైన ఆహారం అందజేస్తారు. మరో వారం రోజుల్లో పందాలకు సర్వద్ధం అవుతున్నాయి.

# కోటి రూపాయలతో తారు రోడ్డు23 ఏళ్ల నాటి రోడ్డుకు మోక్షం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల కేంద్రంలో జీలుగుమిల్లి నుండి మక్కినవారిగూడెం వరకు 23 సంవత్సరాల నుంచి అష్టవ్యస్థగా ఉన్న రోడ్డుని గెలిచిన ఆరు నెలల కాలంలోనే కోటి రూపాయలు నిధుల తో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ,జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమనుగు రవికుమార్ శంకుస్థాపన చేశారు .23 ఏళ్ల తర్వాత ఈ రోడ్డుకు పూర్వ వైభోగం కలిగించినందుకు స్థానిక గ్రామస్తులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నారు. అనంతరం కొట్టే రంగారావు అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్నా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారిని పరామర్శించి వారికీ ఆర్థికంగా సహాయ పడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము , ఎంపీపీ కోర్స పోచమ్మ , సర్పంచ్ చిర్రి జగదాంబ ,వీరభత్తుల ధనుంజయ ,చిర్రి శ్రీను , కోలా మధు ,రూప సత్యనారాయణ ,కోలా ధర్మరాజు ,నారగని నరేంద్ర, పాలోజి దుర్గాప్రసాద్,కొట్టే శాంతి కుమార్ మరి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం అడవిలో తవ్వకాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం





శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ఇంకా మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయి. ఎక్కడ చూసినా మూఢనమ్మకాలను విశ్వసిస్తున్న వారు కనిపిస్తున్నారు. ముగ్గులేసి, కోళ్ళు బలిచ్చి ఎక్కడ పడితే అక్కడ ఇటీవల కాలంలో క్షుద్ర పూజలు పెరిగిపోయాయి. నేటి హైటెక్ సమాజంలోనూ క్షుద్ర పూజలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మంత్ర తంత్రాలు, గుప్త నిధుల పేరుతో క్షుద్ర పూజలు, చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలు ఇంకా ప్రజలను వేధిస్తూనే ఉన్నాయి. తాజాగా మండలంలోని జీడిగుప్పర్ రోడ్లో అటవీ ప్రాంతంలో పూసి వాగు చప్ట వద్ద రోడ్డు పక్కన గుప్త నిధుల పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు త్రవ్వకాలు జరిపిన ఆనవాళ్లు కనిపించాయి. కొందరు అటుగా వెళుతూ చూచిన నేపథ్యంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన స్థలంలో పసుపు కుంకుమ గొయ్యి చుట్టూ మేకులు కొట్టినటువంటి ఆనవాళ్లు, అక్కడే చెట్టు వద్ద పూజలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. ఇటీవల కాలంలో శ్రీరామగిరి రామాలయంలోనీ స్వామివారిని ఊరేగింపు చేసే వాహనాలను దొంగలు దొంగిలించుకు పోయారు. అదేవిధంగా వడ్డిగూడెం గ్రామంలోని శివాలయం ఆవరణంలో ఉన్న సుబ్రమణ్య స్వామి విగ్రహాన్ని దొంగలు దొచుకుపోయారు. అలాగే రేఖపల్లి గ్రామం వద్ద గల కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో గల సుబ్రమణ్య స్వామి విగ్రహాన్ని కూడా దొంగలు దోచుకెళ్లారు. దేవాలయాల్లో విగ్రహాలు దోచుకుపోతున్న వారిని, అటవీ ప్రాంతాల్లో గుప్త నిధులు కోసం తవ్వకాలు చేస్తున్న వారిని సంబంధిత అధికారులు గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# 15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి

ప్రజా భూమి,ద్వారకాతిరుమల



మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు15 లక్షల రూపాయలు ఎన్ ఆర్ జి సి నీ ధులతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, హుఇమ్మడి రత్నాజీ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్,మాజీ సర్పంచ్ తూంపాటి సుధీర్,ఏపూరి కిషోర్, స్థానిక నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

# పశువుల ఉచిత గర్భకోశ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి

ప్రజా భూమి, ద్వారకాతిరుమల



మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు అనంతరం రైతులకు పశువుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య,మాజీ జడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి చౌదరి, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, తూంపాటి సుధీర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్,పశుసంవర్ధక శాఖ అధికారులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పేషెంట్ కు ఒకేసారి మూడు నెలల్లో పించన్ అందజేత

ప్రజా భూమి, ద్వారకా తిరుమల



మండలంలోని జాజులకుంట గ్రామ పంచాయతీ,మలసాని కుంట గ్రామానికి చెందిన కొండేపూడి వెంకటేశ్వరరావు,యాక్సిడెంట్ జరిగి,గడచిన మూడు నెలలుగా హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు గౌరవ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించిన సందర్భంగా నేటి ఉదయం హైదరాబాద్ హాస్పటల్లో సచివాలయ సిబ్బంది వారికి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, కూటమి ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కి, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కి, కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,సాయిల రమేష్, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు జైపాల్ సింగ్ ముండా: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఆదివాసి మహాసభ వ్యవస్థాపకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి జైపాల్ సింగ్ ముండా భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక సింగన్నపల్లి కాలనీ, కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకల కార్యక్రమానికి బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. తొలుత జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతి చిన్న వయసులో శాసనసభ్యునిగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న ఎమ్మెల్యే బాలరాజును ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ ఘనంగా సన్మానించింది. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యావేత్తగా, క్రీడాకారునిగా, ఉద్యమకారునిగా, రాజకీయ నాయకునిగా జైపాల్ సింగ్ ముండా రాణించారని తెలిపారు. భారత రాజ్యాంగ సభ సభ్యునిగా జీవితాంతం ఆదివాసీల హక్కుల కోసం పోరాడి, ఆదివాసీల హక్కులను భారత రాజ్యాంగంలో చేర్పించిన ఆదివాసి ముద్దుబిడ్డ జైపాల్ సింగ్ అని అభివర్ణించారు. 1928లో భారత హాకీ టీం కెప్టెన్గా వ్యవహరించి ఒలింపిక్స్ లో భారతదేశానికి గోల్డ్ మెడల్ సాధించిన తొలి గిరిజన క్రీడాకారుడు జైపాల్ సింగ్ ముండా అని కొనియాడారు. ఒక జాతి అభివృద్ధి ఆ జాతి ప్రజలు మాట్లాడే భాష, ఆచరించే సంప్రదాయాలపై ఆధారపడి ఉంటాయని, భాషా, సంప్రదాయాలను అభివృద్ధి చేసుకోవడం ప్రతి ఆదివాసి బాధ్యత అన్నారు. గత నెల 10వ తేదీ నుండి నేటి వరకు పోలవరం ముంపు గ్రామాల్లో ఆదివాసి హక్కుల ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తూ, వారి మనుగడను ముందుకు తీసుకు వెళుతున్న ఆదివాసి సంఘాలను అభినందించారు. తన వంతు బాధ్యతగా గిరిజనులను అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉంచడానికి తగిన కృషి చేస్తున్నానని అన్నారు. పోలవరం నియోజకవర్గం నుండి అమెరికా ఖండంలో వైద్య శాస్త్రవేత్తగా పనిచేసి, క్యాన్సర్ వ్యాధికి మందును కనిపెట్టడంలో కీలక పాత్ర పోషించిన కొవ్వాసి సూర్యప్రకాష్ ను అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తెల్లం వెంకాయమ్మ( బుట్టాయగూడెం ), బన్నే బుచ్చిరాజు( నిమ్మల గూడెం) మడకం రామలక్ష్మి( లక్ష్మడు గూడెం), కుంజా వెంకటేశ్వరరావు, జోడే దుర్గాప్రసాద్, తాటి రాములు,ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కురసం దుర్గారావు, గౌరవ సలహాదారుడు కొవ్వాసి శ్రీనివాస్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చిర్రి దేవరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు ఎస్. రామ్మోహన్, ఏఎస్పీ నాయకులు తెల్లం లక్ష్మణ్, రవ్వ బసవరాజు, పొడియం కొవ్వాడయ్య, సోదెం ముక్కయ్య, లక్ష్మణరావు, కుంజం ప్రసాద్, సీనియర్ తెలుగుదేశం నాయకుడు చోడెం రామచంద్రరావు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ఈరోజు క్రాంతి జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహమునకు పూలమాలలు చేత ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయుల అందరిని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు సావిత్రిబాయి పూలే యొక్క సేవలు సాంఘిక సంస్కరణకై ఆమె చేసిన కృషిని కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయులు బిరుదు గద్ద నాగేశ్వరరావు నల్లమోతుల సత్యనారాయణ, రాములు, బాలాచలం, ప్రసాదు, పల్లాలు, రమేష్,మురళి, రాధాకృష్ణ, బాలాజీ, దేవ ప్రియ, విజయ కుమారి, చైతన్య, సుజాత, శారద, ప్రియాంక రాజకుమారి, రాజశ్రీ,జయశ్రీ, గీతాదేవి సావిత్రి బాయి పూలే సేవలు కొనియాడారు.

# నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊట ధ్వంసం

## - 40 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాభూమి,టి.నరసాపురం.



ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ శ్రీలత ఆదేశాల మేర జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఆవులయ్య ఆధ్వర్యం లో చింతలపూడి ప్రోహిహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల టి.నరసాపురం మండలంలో వెలగపాడు గ్రామం లో శుక్రవారం నాటు సారాయి తయారీకి సిద్ధంగా వుంచిన 1400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేసి , 40 లీటర్లు నాటు సారాయిని స్వాధీనపరచుకుని ఏ1 గట్టు చక్రి వెలగపాడు ఏ2 గట్టు రాంబాబు వెలగపాడు అను ఇరువురుల పై పరారి కేసు నమోదు చేయడమైనది అని చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐఆర్వీఎల్ నరసింహారావు హెచ్సి పురుషోత్తం కానిస్టేబుల్ సత్యనారాయణ మహిళా కానిస్టేబుల్ నస్రీన్ లు పాలుగొన్నారు.

# సందడిగా మారిన కుక్కునూరు మండలం బ్యాంక్ అకౌంట్ లోకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

## ఐదు సంవత్సరాలగా ఎదురుచూస్తూ నేటికీ నెరవేరింది

## 41.5 కాంటూరు లెవెల్ ఇచ్చారు సరే మిగతా వారి సంగతేమిటి

ప్రజాభూమి కుక్కునూరు

మండలంలో 41. 5 కాంటూర్ లెవెల్ వరకు మాత్రమే శుక్రవారం నాడు ఆర్ అండ్ ఆర్ కేజీలు ప్యాకేజీలు బాధితులు అకౌంట్లోకి పడటంతో ఐదు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా కల టిడిపి కూటమి ప్రభుత్వంతో నెరవేరిందని ప్రజలు ఆనంద ఉత్సాహంతో హర్షం వ్యక్తం చేశారు 41. 5 కా%శీ%టూరు లెవెల్ వారికి మాత్రమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు అవి వారి అకౌంట్లో ఆరు లక్షల 36 వేల రూపాయలు పడ్డాయి కానీ కొందరికి ఇల్లు వద్దు అనుకున్న వారికి ఇంటి అమౌంటు పడకపోవడంతో నిరుత్సాహం చెందుతున్నారు ఇదిలా ఉండగా 45.5 కాంటూరు లెవెల్ వాళ్లకి ప్యాకేజీలు ఎప్పుడు ఇస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారడంతో ప్రజల్లో గందరగోల పరిస్థితులు నెలకొన్నాయి మండలంలో 8 గ్రామాలకి ఇచ్చి మిగతా గ్రామాలను ప్యాకేజీ అవార్డు కాకపోవడంతో మా పరిస్థితి ఏంటి అంటూ నిరుత్సాహంతో ఉన్నారు 41.5 కాంటూరు లెవెల్ కు పొలాలు మొత్తం మునిగిపోతాయని ఇక్కడ ఉపాధి లేని ప్రాంతంలో ఖాళీగా ఇళ్లలో ఉండి గడ్డు పరిస్థితి నెలకొంటుందని మిగిలినవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా ఒక కుక్కునూరు లోనే ఏ బ్లాక్ మాత్రమే 41.5 కాంటూరు లెవెల్ కు తీసుకున్నారు మిగతా ఈ ఒక గ్రామాన్ని బిసిడి బ్లాకులుగా విభజించారు ఏ బ్లాక్ మునిగితే బి సి డి బ్లాక్ ల లోకి సైతం నీరు చేరుతాయి కానీ అధికారుల తప్పిదం వలన మిగతా బి సి డి బ్లాక్ లను 45 కాంటూరు లోకిచేర్చారని అధికారుల తప్పిదం వలన మండలం మొత్తం గందరగోళంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ముంపు నిర్ధారణ జరిగిందని మండల ప్రజలు చర్చించుకోవడం శోచనీయంగా మారింది ఇదిలా ఉండగా అధికారులు నిర్లక్ష్యం వల్ల మండలంలో కోట్లాది రూపాయలతో బిల్డింగ్ల సైతం నిర్మాణాలు జరిగాయని వీటి నష్టపరిహారం ప్రశ్నార్థకమేనా అని ప్రజల చర్చించుకుంటున్నారు ఏదేమైనాప్పటికీ పోలవరం అనేది మండలాన్ని యూనిట్గా తీసుకొని ఇవ్వటమే శ్రేయస్కరమని స్థానికులు అంటున్నారు కొందరికిచ్చి కొందరికి ఇవ్వకపోవడంతో ఈ మండలంలో ఉన్నవారికి వ్యాపారులు లేక ఇటు ప్యాకేజీల లేక ఆసరా కోల్పోతారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏమైనాప్పటికీ ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 41.5 కాంటూరు లెవెల్ ప్యాకేజీ ఇవ్వటం సంతోషదాయకమని ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు అన్నమాట ప్రకారం ప్రభుత్వం నిలబడు తుందని ప్యాకేజీ తీసుకున్నవారు తెలుపుతున్నారు ఈ అధికారుల తప్పిదాల వల్ల ప్రజల నష్టపోతే బాధ్యులు ఎవరు అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది

# ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్ఐ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ప్రజాభూమి 2025 సంవత్సరానికి చెందిన నూతన క్యాలెండర్ను స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ శుక్రవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభూమి దినపత్రికలో ఎప్పటికప్పుడు మండలంలోని సమాచారాన్ని ప్రచురిస్తూ అందరి మన్నలను పొందిందని, రానున్న కాలంలో ప్రజాభూమి పత్రిక మరింత ముందుకు దూసుకు వెళ్లి, పి డి ఎఫ్ నుంచి మండలానికి పేపరు వచ్చే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భూమి రిపోర్టర్ మసకపల్లి సత్తిబాబు, శుభోదయం రిపోర్టర్ ఏక్కేల నాగేంద్రబాబు, ఆంధ్ర పత్రిక రిపోర్టర్ దన్నాన రామారావు, సాగర శబ్దం పత్రిక రిపోర్టర్ గోలి వికాస్, గోదావరి పత్రిక రిపోర్టర్ జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు కుంజా నాగేంద్ర గుండెపోటుతో ఆకస్మిక మృతి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని ముప్పిన వారి గూడెంకు చెందిన ఆదర్శ రైతు కుంజా నాగేంద్ర గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో,కుటుంబ సభ్యులు నాగేంద్రను బుట్టాయగూడెం లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. నాగేంద్రను పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నాగేంద్ర మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న ఆయన స్నేహితులు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని, నాగేంద్ర మృతదేహాన్ని సందర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. మండలంలో ఆయన చేసిన పలు సామాజిక కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాగేంద్రకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# హైందవ శంఖారావం విజయవంతం కావాలని మోటార్ సైకిల్ ర్యాలీ

ప్రజాభూమి,టి.నరసాపురం.



విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభ విజయవంతం కొరకు సంఘీభావంగా శుక్రవారం టీ నర్సాపురం శివాలయ ప్రాంగణం నుంచి హిందూ సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీ టీ నర్సాపురం పంచాయతీలోనూఏ పుకుంట, శ్రీరామవరం గ్రామాల్లో నిర్వహించారు. జై శ్రీరామ అంటూ నినాదాలతో ఈ ర్యాలీ హోరెత్తింది. ఈ సందర్భంగా హిందూ సంఘ నాయకులు మురళి రాము రాజు నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ప్రకటించడం కోసం హైందవ శంఖారావంఏర్పాటు చేయడం జరిగిందన్నారు . స్వయం ప్రతిపత్తి ద్వారా హిందూ దేవాలయాలకు దేవాదాయ శాఖ నుంచి విముక్తి కలుగుతుందని ఉన్నారు. రాష్ట్రంలోశిధిలావస్తులో ఉన్నటువంటి రామాలయాలను పునర్నించుకోవచ్చని దేవస్థానంలో హిందువులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కాబట్టి హైందవ శంఖారావానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## తొండంగిలో అభివృద్ధి పనులకు యనమల రాజేష్ శంఖుస్థాపన

### ప్రజా అవసరాలు తీరుస్తామన్న యువ నేత



ప్రజా భూమి తుని

తొండంగి సర్పంచ్ సోమల ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రం తొండంగిలో అభివృద్ధి పనులకు శ్రీ కారం చుట్టారు. నూతన బోర్వెల్ మరియు సిసి రోడ్ల నిర్మాణ పనులకు యువనేత యనమల రాజేష్ శంకుస్థాపన చేసారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ బాబు , దూలం మురళి, బంటుపల్లి అన్వేష్, పక్కుర్తి నూకరాజు నేమాల కృష్ణ కందా మురళి పక్కుర్తి వంశీకృష్ణ,దూలం బుజ్జి , ఎలుగుబంటి నాగు , గల్లా సత్యనారాయణ నాగం నాగబాబు నాగం పరమేశ్ . ఖండవల్లి గణేష్ మారినేడి చంటిబాబు ,, పసుపులేటి రాంప్రసాద్ ,మారినేడి సంతోష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిపిన మమత పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వర రావు




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురు గుండా చిట్టోడి తోటలో వినాయక టెంపుల్ ఆపోజిట్ మమతా పబ్లిక్ స్కూల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి మహోత్సవ సందర్భంగా స్కూల్లో ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మమతా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కట్ట నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అమోఘం ముఖ్యంగా ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుబడిన మహిళ సైతన్యమూర్తి సమాజంలో రుగతలు రూపుమాపడానికి విశిష్టత కృషిచేసిన సామాజిక ఉద్యమకాన్ని శ్రీమతి సావిత్రిబాయి పూలే అన్నారు అదేవిధంగా ఈరోజు జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో.కరెస్పాండెంట్ కట్టా నాగేశ్వర రావు సతీమణి భాను ఇన్చార్జి ఝాన్సి , సతీష్ , స్టాఫ్: సంతోషి మీరా వరలక్ష్మి ఉమాదేవి జ్యోతి సీత దేవి వీరలక్ష్మి , రేఖ గల లోవ , శివ జ్యోతి , సత్యవేణి , సరస్వతి , సునీత భవాని రష్మి సూరిబాబు గజేశ్వర రావు, సుధాకర్ రెడ్డి , రాజు పి ఈ టి చైతన్య తదితరులు పాల్గొన్నారు

## ధనుర్మాసం సందర్భంగా 150 కేజీల పులిహోరలో వెంకటేశ్వర స్వామి దర్శనం



ప్రజాభూమి తుని

కాకినాడజిల్లా తుని మండలం ఎస్ అన్నవరం గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా 150 కేజీల బరువు గల పులిహోరలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేలాదిగా భక్తులు ప్రసన్న వెంకటేశ్వర స్వామి సన్నిధానానికి చేరుకుని పులిహోర మరియు డ్రై ఫ్రూట్స్ అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీవారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందం పొందారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

### బాధితుడికి కుటుంబాలకు చెక్కు ఇచ్చిన వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ఈరోజు శుక్రవారం ఆరోగ్యమే మహాభాగ్యం భావించి ప్రజల కష్టాల్లో ఇంటికి పెద్ద కొడుకుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విలువునిస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు పిఠాపురంలో నాలుగో వార్డ్ లో చింతపల్లి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు 92.858 సీఎం రిలీఫ్ ఫండ్ కుటుంబ సభ్యులకు ఇచ్చారు.రెండో వార్డ్ లక్క బాబి కుటుంబ సభ్యులకు 51.5500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే వర్మ అందజేశారు ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను రూపంలో వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం పిఠాపురంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని వైద్యానికి ఖర్చులను సీఎం చంద్రబాబు నాయుడు ఉదాహరణ స్వభావంతో సీఎం రీఫిండు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకపోయినా ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని వాళ్ళకి కృతజ్ఞతలు తెలుగు చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ పి ఎస్ ఎన్ వర్మ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరం నగేష్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నల్ల శ్రీను కౌన్సిలర్ బంగారు బాబు రాయుడు శ్రీనుబాబు ఏలేరు నీటి సంఘం డైరెక్టర్లు చైర్మన్ సోము సత్తిబాబు కొరుప్రోలు శ్రీను సోనా బాబు ఎక్స్ వైస్ చైర్మన్ పిల్లి చిన్న ఆలం దొరబాబు సుబ్బారావు తిరుమలరావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు

గండేపల్లి ప్రజా భూమి.

గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామం నందు ఆయిల్ ఫామ్ రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏ ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయి ల్ ఫామ్ తోటలను వేసుకోవడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని తెలియచేసారు. ఆయిల్ ఫామ్ తోట పంట యొక్క ప్రాముఖ్యత,ప్రత్యేకతల గురించి వివరించారు. కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాలు గురించి,పంటను ఆశించే చీడ పీడలు మరియు వాటి యాజమాన్య పద్ధతులు గురించి వివరి%శీ%చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ రైతు పాలకుర్తి ఆదినారాయణ మాట్లాడుతూ పామాయిల్ పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడును సాధిస్తున్నానని మిగతా రైతులు కూడా ఈ పంటను ప్రోత్సహించి ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ఎస్ వీర్రాజు, సిహెచ్ దుర్గా ప్రసాద్, వివిఏ సుమిత్ర, ఆయిల్ ఫామ్ రైతులు, తదితరులు పాల్గొన్నారు



# డిమాండ్ల పరిష్కరించకుంటే తాడో పేడో తేల్చుకుంటాం

## దివీస్ కు కోన గంగపుత్రుల స్ట్రాంగ్ వార్నింగ్




ప్రజా భూమి తుని

డెడ్ లైన్ ముగిసిందీ. దివీస్ దారికి రాలేదు. దివీస్ రసాయనిక వ్యర్థాల వల్ల మత్స్య సంపద కను మరుగైయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చిన గంగపుత్రులు పైపు లైన్ ను వ్యతిరేకిస్తున్నారు. మొదట్లోనే విషతుల్యమైన దివీస్ కర్మాగారాన్ని కోన గ్రామాల ప్రజాభిప్రాయాన్ని బేఖాతరు చేసింది.జాలర్ల మనోభావాలను దెబ్బకొట్టింది.తమకు జీవనాధారమైన మత్స్య సంపద నాశనమైయ్యేలా పైపు లైన్ నిర్మాణం చేపట్టింది.రసాయనిక వ్యర్థాల వల్ల మత్స్య సంపద లేకుండా పోతుందని తక్షణమే పైప్ లైన్ ను నిలిపివేయాలన్నదీ తీరు గ్రామాలు ప్రజల డిమాండ్.దీనికి తోడుగా ఆర్థిక పరమైన డిమాండ్లను దివీస్ ముందు ఉంచిన జాలర్లు ఉద్యమానికి పురుడు పోసి జిల్లా యంత్రాంగానికి మొర పెట్టుకున్నారు.డిమాండ్ల పరిష్కారానికి జనవరి 1వ తేదీ డెడ్ లైన్ విధించారు అయినా దివీస్ నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదు.యాజమాన్యం ఒంటెత్తు పోకడపై గంగపుత్రులు అగ్గిమీద గుగ్గులమవుతున్నారు అయినా సహనం చూపిస్తున్న మత్స్య కారులు



డిమాండ్ల పరిష్కారానికి మరో వారం రోజులు గడువు ఇచ్చారు.ఈనేపథ్యంలో అద్దరిపేట నుంచి చోడిపల్లి వరకు గల మత్స్య కార గ్రామాల పెద్దలు దివీస్ కు వచ్చిమరోమారు వినతి పత్రం అందజేసారు.తమ మాట కాదని దివీస్ ముందు కెళ్ళితే తాడో పేడో తేల్చుకుంటామని తొండంగి మండలంలోని తీరప్రాంత మత్స్య కార నేతలు హెచ్చరించారు మండల టీడీపీ అధ్యక్షుడు చౌక్కా అప్పారావు,జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ చౌక్కా కాశీ, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చౌక్కా మహంకాళి,సూరాడ రాంబాబు,అంగుళూరి సుధాకర్,ముత్తి రమణ, చౌక్కా జగన్నాధ రావు చౌక్కా బుల్లెబ్బాయి,గంటా లక్ష్మణ్,కోడా అప్పలరాజు,వెరిపల్లి కాశీరాజు,గరికిన లోవరాజు,బడే దుర్గాప్రసాద్,పంపాదిపేట సతీష్,యజ్జల మామూళ్ళు తదితరులు పాల్గొన్నారు

# ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్ ఎంపవ ర్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి అని, 1848 జనవరి 1 తేది న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారని. నూతన వ్యవస్థ కోసం,





ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన మహా మహిల అని, సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణియని కొనియాదారు. ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పనిచేయాలని కోరారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కే. శ్రీలక్ష్మి. కమిటీ సభ్యులు కుమారి మేరీ రోజులైనా సిహెచ్ పుష్ప. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు వీరభద్రరావు సతీష్ అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్రవరం అవంతి రొయ్యల ఫ్యాక్టరీ కార్మికరాలుకి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ద్వారా న్యాయం

## చిన్న ఏలూరు గ్రామస్తులు, కార్మికులు హర్షం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ప్రత్తిపాడు మండలం చిన్న ఏలూరు గ్రామానికి చెందిన జామి మహాలక్ష్మి( 33)అనే మహిళ మృతి చెందింది.మహాలక్ష్మి పని చేస్తున్న సమయంలో కంపెనీలో కింద పడిపోవడంతో తలకి బలమైన గాయమైందని, కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఆమె మృతి చెందిందని బంధువులు, పనిచేసే తోటి కార్మికులు కంపెనీ వద్ద మహాలక్ష్మి మృతదేహంతో నిరసనకు దిగారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనికుటుంబ సభ్యులు, తోటి కార్మికులు మృతదేహంతో కంపెనీ వద్ద నిరసన దిగారు.దాదాపు 10 గంటలు కొనసాగిన నిరసన అనంతరం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కంపెనీ యాజమాన్యం, కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యం పై ఉందని ఎమ్మెల్యే సత్య ప్రభ గట్టిగా చెప్పడంతో కంపెనీ యాజమాన్యం దిగి






వచ్చింది.ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో బాధిత కుటుంబానికి 13 లక్షల రూపాయల నష్టపరిహారం, మృతురాలి భర్తకి కంపెనీలో ఉద్యోగం, పిల్లలకు పిల్లలు చదువుకు నెలకి 6 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేయడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది అని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మీడియాకు తెలిపారు.ఎమ్మెల్యే చొరవతో బాధిత కుటుంబానికి న్యాయం జరగడంతో కుటుంబ సభ్యులు, ఏలూరు గ్రామస్తులు, ఇతర కార్మికులు, ఎమ్మెల్యే సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అపార్ట్మెంట్స్ లో జంగిల్ క్లియరెన్స్

### ప్రైవేట్ కూలీలు లను పెట్టి క్లీన్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కనకారావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రైల్వే గోర్స్ రోడ్ 15వ వార్డు మోహన్ నగర్ టీక్కో అపార్ట్మెంట్స్ లో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి దీనివల్ల అపార్ట్మెంట్లో నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో పాములు తేళ్లు జర్లు అనేక విశ్వ జంతువులు తిరుగుతున్నాయి వీటివల్ల అపార్ట్మెంట్లో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ విషయంపై అపార్ట్మెంట్ ప్రజలు కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబుతో చెప్పడంతో.15 వార్డు మున్సిపల్ కౌన్సిలర్



రాయుడు శ్రీనుబాబు 10వ వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావుతో అపార్ట్మెంట్స్ లో ప్రజలు రాత్రులు తిరగాలన్న వెళ్లాలన్న భయమేస్తుంది అంటూ భయభ్రాంతులకు గురవుతున్నారని . అపార్ట్మెంట్ చుట్టూరు విశ్వ పురుగు జంతువులు తిరుగుతున్నాయని దానికి సంబంధించి జంగిల్ క్లియరెన్స్ చేయాలని కమిషనర్ కి చెప్పడం జరిగింది తక్షణమే కమిషనర్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ చెప్పడంతో ఈరోజు గురువారం అపార్ట్మెంట్స్ దగ్గర ఉన్న పిచ్చి మొక్కలు ఏవైతే ఉన్నాయో అపార్ట్మెంట్ చుట్టూరని అవన్నీ కూడా తొలగించాలని రోడ్ క్లియరెన్స్ కూడా జెసిబి తో చేయించాలని మున్సిపల్ కమిషనర్ కనకారావు సాటిస్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ కి చెప్పడం జరిగింది. ఈ రోజు అపార్ట్మెంట్స్ లో ప్రైవేటు వ్యక్తుల్ని కూలీలను పెట్టి రోడ్డు క్లీనింగు అపార్ట్మెంట్స్ చుట్టుపక్కల ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగింది.



# యువ వ్యాపార వేత్త సిటీ కేబుల్ సీఈవో హఠాన్మరణం: దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన యనమల

ప్రజా భూమి తుని

తుని సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి తనయుడు యువ వ్యాపార వేత్త చోడిశెట్టి హేమశంకర్ హఠాన్మరణం చెందారు.తండ్రి అడుగు జాడల్లో నడిచి చిన్న తనం నుంచే పలు ప్రజాభ్యుదయ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన హేమశంకర్ ఇక లేరన్న వార్తతో యువకులు తట్టుకోలేకపోయారు.పది మందికి సాయ పడాలన్న లక్ష్యం మెండుగా ఉన్న హేమశంకర్ జేసీఐ క్లబ్ ను ఆవిష్కరించి యువతలో సామాజిక దృక్పథం పెంపొందించేందుకు అవిరళ కృషి




చేసారు.మరో వైపు వ్యాపార రంగంలో కూడ బాగా రాణించిన హేమశంకర్ సిటీ కేబుల్ ద్వారా బుల్లి తెరపై ప్రేక్షకులకు వినోదభరితమైన కార్యక్రమాలు అందించారు.మంచి వక్తగా పేరొందిన హేమశంకర్ గుండె పోటుతో కుప్ప కూలిపోయారు ఆసుపత్రికి తీసుకెళ్ళే లోగానే ఆయన తుది శ్వాస విడిచారు హేమశంకర్ మృతి పట్ల మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, టీడీపీ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి,మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ మల్ల గణేష్, పప్పు నవీన్,జక్కాన రాము నాయుడు,చిటికెల శ్రీనివాసరావు, మంతిన గంగాధర్, సుర్ల బోడయ్య పోలిశెట్టి రామలింగేశ్వర రావు, గాడి రాజబాబు,వెలగా వెంకట కృష్ణారావు తెలుగు పార్టీ మీడియా కోఆర్డినేటర్ పసగడుగుల రాంబాబు, తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ త్రో బాల్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

గండేపల్లి ప్రజాభూమి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కు చెందిన ఐ ఎంసిఏ (ప్రథమ సంవత్సరం) విద్యార్థి,బి మౌనేష్, సీనియర్ ఇంటర్నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో (భారతదేశం %జం% శ్రీలంక) పాల్గొని తన జట్టు రన్నర్-అప్ స్థానం సాధించడంలో విశేష కృషి చేసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేవలం విద్యార్థి వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా ఆదిత్య సంస్థ క్రీడా పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిన మౌనేష్ ను ప్రో ఛాన్సలర్ డాక్టర్



నల్లిమిల్లి సతీష్ రెడ్డి, , వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రామశ్రీ ఎస్, ఐఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ ఎం వంశీ కృష్ణ, మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం నుండి లెక్కింపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని ( శ్రీ లక్ష్మీ చెన్న కేశవ శవస్వామి ఆలయంలో ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వహిం చారు. మూడు నెలలగాను హుండి.ఆదాయం. రూ.5,85, 374.00. రూపాయలని దేవస్థానం ఈవో గొలమారిశ్రీనివాస్రెడ్డి తెలిపారు

# సబ్ కలెక్టర్‌ను శాలువాతో సత్కరించిన ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తాలూకా యూనిట్ ఏపీఎన్జీవో అసోసియేషన్ సభ్యులు అందరూ అధ్యక్షులు డాక్టర్ బి.వి శ్రీనివాస్ శాస్త్రి ఆధ్వర్యంలో మార్కా పురం సబ్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగాకలవడం జరిగినది అనంతరం శాలువాతో సత్కరించి పూల మొక్కలను అందించడం జరిగింది

# ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్‌గా ఎం. నిరంజన్ బాబు





ప్రజా భూమి, రామచంద్రపురం

ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ గా సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. నిరంజన్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. జాతీయ స్థాయిలో ఫార్మాసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్గా ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ . యం.సుమలత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ కౌన్సిల్ మెంబర్ ఎంపికవ్వడం సంతోష దాయ కమని తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల కరస్పాండెంట్ యం. సుమలత, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందితో ఘనంగా సత్కరించారు. విద్యార్థిని విద్యార్థులు నిరంజన్ బాబుకు శుభాకాంక్షలు తెలియచేసారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా అత్యంత ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.. 108 వసంతాల సుదీర్ఘ ఘన చరిత్ర కలిగినటువంటి విద్యా వనంలో సావిత్రిబాయిపూలే 194వజయంతి నిపురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ మహిళా దినోత్సవసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నమండలవిద్యాశాఖిధికారిని కె.శర్వాణీ మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని. ఉపాధ్యాయినులు అటు గృహిణిగా ఇటు గురువుగా ద్విపాత్రాభినయం చేస్తూ విలువలు కలిగిన సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తుందని అట్టి మహిళ ను గౌరవించే సాంప్రదాయం భారతీయ సంస్కృతిలో ఉందని అలాంటి అవకాశంకల్పించిన సావిత్రిపూలేసేవలను కొనియాడారు పాఠశాలలో పనిచేస్తున్న మహిళాఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ డి బాలయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఆర్యవైశ్య యువజన సమాఖ్య 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ప్రొద్దుటూరు ఆర్యవైశ్య యువజన సమాఖ్య వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్యవైశ్య యువజన సమాఖ్య అధ్యక్షుడు గాజులపల్లి అభినయ్ ఆర్యవైశ్య యువజన సమాఖ్య స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీ మాత ఆశీస్సులతో 2025లో ప్రొద్దుటూరు ప్రజలందరికి సకల శుభాలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తాము రూపొందించిన ఈ క్యాలెండర్ లో ప్రొద్దుటూరు అమ్మవారిశాలలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి మూలవిరాట్టుతో పాటు, మరో 9 ప్రాంతాలకు చెందిన అమ్మవారి మూలవిరాట్టులతో క్యాలెండర్ ను రూపొందించామని తెలియజేశారు. ఈ క్యాలెండర్ ను పాత్రికేయుల మధ్యలో ఆవిష్కరించడం ఆనందకరమన్నారు.

# హిందువుల హైందవ శంఖారావం ర్యాలీ

## - అలరించిన చిన్న పిల్లల కోలాటం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నుండి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందువుల హైందవ శంఖారావం భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నుంచి ఆంజనేయస్వామి ఆలయం మీదుగా గాండ్ల వీధి, కడప రోడ్డు, నాలుగు రోడ్లు కూడలి, గాంధీ రోడ్డు మీదుగా హిందువులందరూ భారీ ర్యాలీగా తరలివచ్చారు. శ్రీరాముని ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ర్యాలీ వెంట చిన్నపిల్లలచే కోలాటం నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ రేపు 5వ తేదీన విజయవాడ పట్టణంలో సమక్షంలో జరిగే హైందవ శంఖారావ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హిందువులందరూ ఏకం కావాలన్నారు. దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్న లక్ష్యంతో విజయవాడలో జనవరి 5 ఆదివారం హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించబడుతున్నదని తెలిపారు. హిందూ బంధువులంతా ఈ కార్యక్రమంలో లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, సభ్యులు, హిందువులు పాల్గొన్నారు.





# ఎ.రంగంపేటలో మినీ గోకులంకు భూమి పూజ ,శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**-రంగంపేట నుండి భీమవరం వరకు 103 గోకులాలకు మంజూరు చేసిన రాష్ట ప్రభుత్వం..**

ప్రజా భూమి,చంద్రగిరి:





చంద్రగిరి మండలం, ఎ.రంగంపేట గ్రామ పంచా యతీలో మినీ గోకులంకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. మినీ గోకులంకు భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. చంద్రగిరినియోజకవర్గంలోని పాడి రైతులకు మినీ గోకులాలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను కోరిన పులివర్తి నాని విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి,పశు సంవర్ధక శాఖ మంత్రి. ఈ క్రమంలో శుక్రవారం రంగంపేటలో మినీ గోకులంకు భూమి పూజ నిర్వహించి, శిలాపలకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గడిచిన 5 సంవత్సరాలలో గత వైసీపీ పాల కులు స్వార్థ ప్రయోజనాలు, నిర్లక్ష్య వైఖరితో రైతులను, వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసా రన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను, రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా వర్షాకాలంలో పాడి ఆవులు వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రగిరి మండలం పరిధిలోని రంగపేట నుండి భీమవరం వరకు ఎన్. ఆర్. జీ.ఎస్ నిధుల ద్వారా సుమారు 103 గోకులాలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ గోకులాలకు సుమారు 2 కోట్ల 2 లక్షల 80 వేల రూపాయలను మంజూరు చేసింద న్నారు. ఉదాహరణకు 2 అవుల మినీ గోకుళంకు 1 లక్ష 65 వేల రూపాయలు, 4 ఆవుల మినీ గోకుళంకు 1 లక్ష 90 వేల రూపాయలు, 6 ఆవుల మినీ గోకుళంకు 2 లక్షల 35 వేల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించినట్టు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి,మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ భవన్ లో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం బీసీ భవన్ లో జరిగినటువంటి నివాళు లర్పించే కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ మాట్లాడుతూ మహిళా వికాసం కోసం తన సతీమణి సావిత్రిబాయిపూలేనువిద్యాభ్యాసం చేయించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసినటువంటి జ్యోతిబాపూలే ఆశయాల మేరకు ఈ దేశంలో అనేకమంది మహిళలువిద్యాభ్యాసాన్ని అందుకున్నటువంటి పరిస్థితిని వారు ఉద్ఘాటించారు ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ నాగపూర్ మహానగరంలోమహిళా విద్యాభ్యాసం కోసం11 పాఠశాలల ను ఏర్పాటు చేసి మహిళలను ఎక్కువ.శాతం మందిని విద్యావంతురాలుగా చేసినటువంటి ఘనత కలిగిన శ్రీమతి సావిత్రిబాయి పూలే అత్యంత పూజనీయులని కొనియాడారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ ఈరోజు దేశంలో మహిళలు ఎంతో ఉన్నతమైనటువంటి స్థానంలో చేరి ఉన్నత విద్యాభ్యాసం చేసి పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారంటే దానికి కారణం 18 శతకంలోసావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషి అని చెప్పి తెలియజేశారు.

# జాబ్ మేళాకుపెద్ద సంఖ్యలోతరలివచ్చిన నిరుద్యోగ యువత..!

ప్రజా భూమి,చంద్రగిరి:





చంద్రగిరి మండల పరిధిలోని నారావారిపల్లెలోనిరుద్యోగ యువత కోసంశుక్రవారం మేగాజాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 20 కంపెనీలు వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనాడు యువనేతయువ గళంలో మాట–నేడుమేగాజాబ్ మేళాబాటతోచంద్రగిరి నియోజక వర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగామెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిఆరునెలలకుఒకసారి జాబ్ మేళానిర్వహిస్తామని ,త్వరలో ఐటీ కంపెనీలు చంద్రగిరికిరానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో1200 మందికి పైగా ఉద్యోగ అవకాశాలుఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, సెర్ప్, హరీశ్రామిక శిక్షణా సంస్థ నేషనల్ కెరీర్ సర్వీస్ వంటి సంస్థలతో ఎంప్లాయిమెంట్ ఉద్యోగ కల్పన శాఖ సమన్వయంతో ఉద్యోగ అవకాశాలనుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహాయ సహకారాలతో ఈ మెగా జాబ్ మేళానిర్వహిస్తున్నామన్న ఎమ్మెల్యే నానిఅన్నారు.ఉద్యోగం చిన్నదైనా... పెద్దదైనా ఆత్మస్థైర్యంతో పని చేయాలన్న తెలిపారు.పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూవచ్చిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపినతెలిపారు. అవకాశం రానివారు నిరాశ చెందకండి త్వరలో మరిన్ని కంపెనీలను పిలిపించి అవకాశంఇప్పిస్తామన్నారు.జాబ్ మేళాకుపెద్ద సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువతకు తాగునీరు, భోజన వసతి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ రెడ్డి,పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు,గౌస్ బాషా, కొండూరు ప్రవీణ్ రాయల్,సక్కూరు ధనుంజయ రెడ్డి,తులసి రెడ్డి,రాజా రాయల్,కాపు వీధి సునీల్, మునిరత్నం రాయల్,మన్సూర్, డిస్ గో పీనాథ్ , కేకే మూర్తి,శంకర్,హుస్సేన్,పాల్గొన్నారు.

# నాడు నేడు సావిత్రిభాయి పూలే మహిళలకు ఆదర్శం

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం గిద్దలూరు మండల కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ తరపున ముగ్గురు మహిళాప్రధానోపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు జింక వెంకటేశ్వర్లు బి యస్ నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లా నయాగర్ గ్రామము లో సామాన్య రైతు కుటుంబంలో 1831 జనవరి 3 వ తేదీన జన్మించింది ఆమె చిన్న వయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరిగినది. ఆమె పాఠశాలను ప్రారంభించి నెమ్మది నెమ్మదిగా ఆమె జీవితంలో 52 పాఠశాలలను నెలకొల్పారు భర్త మరణానంతరం అన్ని బాధ్యతలు ఆమె తీసుకొని ఆమె ఆశ్రమంలో పుట్టినటువంటి బిడ్డను దత్తత తీసుకొని యశ్వంత్ అనే అబ్బాయిని సమాజానికి గొప్ప నాయకుడుగా తయారు చేసింది అది సావిత్రిబాయి పూలే యొక్క గొప్పతనం ఈరోజు మహిళలందరూ కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటంతో మహిళా ప్రధానోపాధ్యా యులుగా మమ్ములను గుర్తించి సత్కరించినందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ అయిన బి యస్ నారాయణరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు ఆయన నిరంతర సేవా కార్యక్రమాల్లో మేము కూడా భాగస్వాములు అవుతామని తెలిపారు. సన్మాన గ్రహీతలు కొండా లక్ష్మీదేవి ముల్లపాడు గంజి వీరభద్రయ్య హై స్కూల్, బారెడ్డి అనురాధ గిద్దలూరు బాలురు హై స్కూల్ , నాగ దాసరి మంజూరేఖ కేవస్ పల్లి హై స్కూల్, ఉపాధ్యాయులు టీ కే ఎస్ ప్రసాదు టీవీ నారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మోరిపిచ్చయ్య, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రంగ నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదర్శమహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే

ప్రజాభూమి పోరుమామిళ్ల:



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని హెచ్ ఎం రవీంద్రబాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, తెలుగు పండిట్ మహేష్ కుమార్ అన్నారు. కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శమన్నారు. ఆమె జన్మదినాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆమె ఎన్నో కష్టనష్టాలను భరించి రాత్రి బడులు నిర్వహించి నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని బాలికలు అభివృద్ధి బాటలో పయనించాలని వారు పిలుపునిచ్చారు. ఆమె చిత్రపటాలను ప్రతి పాఠశాలలో ఉంచాలని, ఆమె విగ్రహాలను ప్రతి మండల కేంద్రంలో నెలకొల్పాలని వారు కోరారు.మహిళలకు విద్య, ఉద్యోగ రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కడప జిల్లాకు విచ్చేసిన విశ్రాంత ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు, కడపజిల్లా నాయకులు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు జంపు చంద్రశేఖర్, పస్తం అంజి, మోతే పెద్ద జమన్న కలిసి వినతిపత్రం సమర్పిస్తూ ఆంధ్రప్రదేశ్ లో బేడ బుడగ జంగాల కుల ధృవీకరణ తదితర స్థితిగతులను వివరిస్తూ ఎదుర్కొంటున్న సమస్యలని క్లుప్తంగా వివరించి తప్పకుండా న్యాయం చేయాలని కోరారు. రిటైర్డ్ ఐఏఎస్, చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఈ సమస్య పై పూర్తి అధ్యయనం చేస్తున్నామని, కొంతమంది స్వార్థపరుల వల్ల రాష్ట్రమంతా బుడగ జంగం కులం నష్టపోతుందని తెలిపారు. ఈ విషయాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి సమస్యను తెలిపి న్యాయం జరిగే కోణంలో చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, రాయచోటి, బద్వేల్, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలకు చెందిన బుడగ జంగం నాయకులు వెంకటేశు, జమ్మయ్య, నారాయణ, నల్లప్ప, సుంకన్న, రాముడు, కోడిగంటి ఆంజనేయ, సి పెంటయ్య, డి శంకర్, కే లక్ష్మయ్య, సి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ...మనందరి భాద్యత

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)



సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాదవారిపల్లె లో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచి కారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్ర మములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపూతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజే యాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించు కోవాలని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యకమములో యం.ఎల్.హెచ్.పి./సి. హెచ్.ఓ. నందీశ్వర రెడ్డి, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి. ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## ఎంపిటిసి కల్వకూరి రమణ ఆధ్వర్యంలో

# ఘనంగా టీడీపీజి ఇన్చార్జి రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి నందు శుక్రవారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ,ఇంచార్జ్ రితీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక పోరుమామిళ్లలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, మాజీ ఎంపీటీసీ నడిపి వెంకటసుబ్బయ్య, కల్వకురి చిన్న వెంకటసుబ్బయ్య, హిమాం హుస్సేన్, తిరుమలశెట్టి సుబ్బారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు బిజివేముల వీరారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి ప్రస్తుతం ఆయన మనవడు యువ నాయకుడు నితీష్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలని అధిష్టానానికి అనేక మార్లు నియోజకవర్గం సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడంలో ఆయన సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, కరిముల్లా, కేశవ, శ్రీకాంత్, నాయబ్, శివకుమార్, నాగేంద్ర ,కిషోర్ ,భాష రాజేష్, నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది.

# హైందవ శంఖారావం జయప్రదం చేద్దాం

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



దేవాలయాల ఆస్తులను ప్రభుత్వ కబంధ హస్తాల నుంచి బయటకు తీసుకురావడానికి విశ్వహిందూ పరిషత్ వారు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేద్దామని పోరుమామిళ్ల విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు ఫణి రావు ,ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి. వరప్రసాద్. గంప శ్రీనివాసులు పేర్కొన్నారు. వారు పోరు మామిళ్ల లో మీడియా సమావేశంలో మాట్లా డుతూ దేవాలయాలు రక్షించు కుందాం హైందవ శంఖారావం కార్యక్రమాన్ని జనవరి 5వ తేదీన విజయవాడలో జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్క హిందూబంధువు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా హిందువుల అస్తిత్వం దేవాలయాల పైన ఆధార పడి ఉందని ధర్మ వీర్ సంస్థ కడప జిల్లా అధ్యక్షుడురాఘవేంద్రతెలియ జేశారు , హిందువుల బల ప్రదర్శన అత్యవసరమని రాయలసీమ అధ్యక్షులు కశ్యప మహర్షి ధర్మవీర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హిందూ పరిషత్ సభ పాల్గొన్నారు.




# విద్యుత్ సరఫరా అంతరాయం

ప్రజాభూమి, వేముల

నేడు వేముల మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని మండల ఏఈ ,శ్రీనివాసులు తెలిపారు మబ్బుచింతలపల్లె, వేల్పుల, రాచకుంట పల్లె, భూమయ్యగారిపల్లె సబ్ స్టేషన్ లో పరిధిలో 33kv నందు ఉదయం 9-00 గంటల నుంచి సాయంత్రం 05-00 గంటల వరకు విద్యుత్ సరఫరా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ నిలిపివేయబడును. నివాస గృహలకు మాత్రమే విద్యుత్ ఉంటుంది. కావున విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా కోరుచున్నారు

# కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్ర సింగ్ ను కలిసిన పోరుమామిళ్ల బిజెపి నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు జితేంద్ర సింగ్ ని, కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని, జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు, ఆదినారాయణ రెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డిని, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డిని కలవడం జరిగిందిని బిజెపి నాయకులు తెలియజేశారు.

# జిల్లా స్థాయి మహిళలుకి కబడ్డి పోటీలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు వికసిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలో జిల్లా స్థాయిలో మహిళలు కి కబడ్డీ పోటీలు ఈనెల 7వ తేదీన ఎద్దుల సుబ్బమ్మ గర్ల్స్ హైస్కూల్ మరియు అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండు ప్రొద్దుటూరు నందు జరుగునున్నాయని వికసిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివ ప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కబడ్డీ పోటీల నందు 15 - 29 సంవత్సరాలలోపు మహిళలు అర్హులని, పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు కాష్ ప్రైస్ మొదటి బహుమతి 10000,రెండవ బహుమతి 7000, మూడోవ బహుమతి 5000 ఇవ్వబడునని, అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్ ఇవ్వబడునని వివరించారు.

# గతంలో మాదిరిగానే ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరగాలి

## రేషన్ పంపిణీ లో అక్రమాలు అరికట్టాలి
## ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చిన వైఎస్సార్సీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటి ఇంటీ కి రేషన్ పంపిణీ కార్యక్రమంను ప్రస్తుత ప్రభుత్వం కుడా కొనసాగించడం జరుగుతోన్నది అని అయితే మన పులివెందుల పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఎం డి యు వెహికల్స్ ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా వెహికల్స్ కు సంబంధించిన ఆపరేటర్లను కొంత మంది వ్యక్తులు బెదిరించి రేషన్ డీలర్ల ఇంటి దగ్గర ఎం డి యు వెహికల్ ఆపరేటర్లను తమ బయో మెట్రిక్ పరిక రాలు ఉపయోగించి ప్రజలకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతోంది. అని దీని వలన ప్రజలకు రేషన్ పంపిణి సరిగ్గ జరగకపోగా అనేక అక్రమాల కు నెలవుగా మారింది. దీని పై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వినతులు మా దృష్టికి రావడం జరిగిం ది అని ఎం డి యు వెహికల్స్ కు స్టాక్ ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో త్రొక్కుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు



ఆటంకం కలిగిస్తున్న వారిపై, చర్యలు తీసుకుంటూ,అదేవిధంగా గతంలోమాదిరి గా " ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆర్డీఓని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్ప,పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా ప్రెసి డెంట్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ లు మూలి మహేష్ రెడ్డి, కో అప్షన్ చంద్రమౌళి సంపత్, ఫకృద్దిన్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)




పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కాంబల్లె గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను, శుక్రవారం రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా జరుగుతున్న స్మశానవాటిక, సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను అన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ కూడా పనులలో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జరుగుతున్న పనులపై చర్చించి ఎలాంటి అవకతవకలు జరగ కుండా చూసుకోవాలన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి గుడి వద్ద విస్తృత ఏర్పాట్లు

## ముక్కోటి ఘనంగా నిర్వహిస్తాం ఉపాధ్యక్షులు కట్ట వెంకటేశ్వర్లు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి అన్నప్రసాద క్షేత్రం వద్ద ప్రతి ఏటా ముక్కోటి ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ అదే విధంగా ఈనెల 10వ తేదీన జరిగే ముక్కోటి మహోత్సవానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఉండే విధంగా ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ వీరాంజనేయ స్వామి అన్న ప్రసాద్ క్షేత్రం అధ్యక్షులు శ్రీరాం రమణమ్మ, ఉపాధ్యక్షులు కట్ట వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఈ మహోత్సవాన్ని ఎంత వైభవంగా నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఈ నెల 10న జరిగే ముక్కోటి ఏకాదశి రోజు శ్రీ వీరాంజనేయ స్వామి వారికి అభిషేకాలు,కుంకుమార్చన, ఆకు పూజ,గణపతి హెూమం, నిర్వహిస్తామని అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాదం వితరణ చేస్తామని తెలియజేశారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎంతో ఉత్సాహం కలిగే



విధంగా చెక్కభజనలు, కోలాటాలు ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు ప్రసిద్ధిగాంచిన భజన మండలి సభ్యులతో నిర్వహిస్తామని అన్నారు అన్నప్రసాదా కార్యక్రమానికి కట్టా సూరప్ప గారి పెంచలయ్య, భజన కార్యక్రమానికి సహకరించిన మామిడి వెంకట రిటైర్డ్ ఎలక్ట్రికల్ లైన్మెన్ గారికి శ్రీ వీరాంజనేయ స్వామి కమిటీ సభ్యుల ఏ,సుబ్బరాయుడు, అంగదాల వెంకటసుబ్బయ్య పాటూరు గంగిరెడ్డి, సి గే సుబ్బారెడ్డి, ఉగ్రారపు వెంకటసుబ్బయ్య, పత్తి సుబ్బరాయుడు, కట్ట చంద్రశేఖర్,చల్ల రోశయ్య, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, తదితరులు హాజరయ్యారు.

## మదర్ థెరిసా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం కీర్తిశేషులు పోలూరి సుబ్బరాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పోలూరి అమర్నాథ్ మరియు వారి కుటుంబ సభ్యులు రంగసముద్రం సచివాలయం ఒకటి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యాలయం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం ఐదు రూపాయల కాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు సుబ్బరాయుడు కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఐదు రూపాయలు కూడా తీసుకోకుండా మాంసాహార విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాగే దాతలు తమ ఇండ్లలో జరుగుతున్నటువంటి శుభకార్యాలలో కానీ మరణించిన వారిని స్మరించుకుంటూ కానీ భోజనం ఏర్పాటు చేయాలనుకున్న నన్ను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. అలాగే పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ సుబ్బరాయుడు తను



ఒకే హాస్టల్ లో చదువుకున్నామని మిత్రుని మరణం వారి కుటుంబానికే కాక తనకు బాధ కలిగించిందని ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇక్కడ భోజన ఏర్పాటు చేయడం అభినందనీయమని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు బంధువులు హరి, వెంకటసుబ్బయ్య, ఎమ్ టి ఎఫ్ సభ్యులు, రంగసముద్రం పంచాయతీ వర్కర్స్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ లీడర్స్ శీలి శివ, గంప శ్రీను, అంజి, ఎంపిటిసి చెంద్రాయుడు పాల్గొన్నారు.

# దేశం కొనియాడదగ్గ సంఘసంస్కర్త సావిత్రీభాయిపూలే

## -ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా,సంఘసంస్కర్తగా సావిత్రీభాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లాఅసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు లు పేర్కొన్నారు .జాతీయమహిళా ఉపాధ్యాయదినోత్సవం సంధర్భంగా పెండ్లిమర్రి దగ్గరలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు సావిత్రీభాయి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించడంతో పాటు,ఎస్టీయు కలసపాడు మండలశాఖ పక్షాన మహిళా ఉపాధ్యాయినులను శాలువాలు,బహుమతులతో సత్కరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో రమణారెడ్డి,శేఖర్ బాబులు మాట్లాడుతూ,మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీ భాయి చేసిన సేవలకు గుర్తుగా ఆమె పుట్టిన రోజున జాతీయమహిళా ఉపాధ్యా యదినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆడపిల్లల చదువుల కోసం ఆమె చేసిన కృషి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు. అలాంటి సావిత్రీభాయిగారిని నేటి బాలికలు, ఎహిళాలోకం స్ఫూర్తిగా తీసుకుని సమాజసేవకు సమయం కేటాయించాలన్నారు. మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్. వి.ప్రసాద్ లు మాట్లాడుతూ బాలికల విద్యా భివృద్ధికోసం అహర్నిశలు కృషిచేస్తున్న కెజిబివి సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం




దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. విద్యాపరంగా కెజిబివిలు మంచి ఫలితాలు కనబరుస్తున్నాయన్నారు. కానీ ఎస్ వోలు,సిఆర్టీలు, పిజిటీలు చాలీచాలని జీతాలతో ఉద్యోగభద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగభద్రత కల్పించి,ఎంటిఎస్ వర్తింప జేయాలన్నారు. అదే విధంగా మహిళా వార్డన్ ను నియమించాలని,నైట్ వాచ్మెన్ లను ఏర్పాటు చేయాలని, కాస్మొటిక్ ఛార్జీలు, భోజన ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకుడు కస్తూరి శ్రీనివాసులు,స్పెషల్ ఆఫీసర్ రెడ్డిజ్యోతి,కెజిబివి కమిటీ జిల్లా కన్వీనర్ బేబిసరోజ, సీఆర్టీలు, పీజీటీలు,బోధనేతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు వేమన సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

రేపు వేమన సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యాలు, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామని వేమన సేవా సమితి అధ్యక్షులు మురుకుటి సూర్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి కోశాధికారి జి ఎన్ సాయికుమార్ ఉపాధ్యక్షులు అంకల్ కొండయ్య కేవీ విజయమోహన్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేమన సేవా సమితి ఆధ్వర్యంలో జనవరి 5 ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రొద్దుటూరు అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలోని పుట్టపర్తి నారాయణాచార్యులు పురపాలక శాఖ గ్రంథాలయంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేమన శతక పద్య పఠనము వేమన చిత్రం చిత్రలేఖనము ఆధునిక సమాజంలో వేమన సాహిత్యం ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని వివరించారు. ముఖ్య గమనిక మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు పద్య పఠనం పోటీలు రెండు పద్యములు తాత్పర్యముతో సహా 6, 7, 8 తరగతుల విద్యార్థులకు వేమన చిత్రం చిత్రలేఖనం పోటీలు 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి ఒక్కో విభాగమునకు ఒక్క విద్యార్థిని మాత్రమే పోటీకి పంపాలని కోరారు. చిత్రలేఖనం పోటీలో పాల్గొనే విద్యార్థులు ఎవరి రంగులు వారే తెచ్చుకోవలెను డ్రాయింగ్ పేపర్లు వ్యాసరచనకు తెల్లకాగితములు నిర్వాహకులే ఏర్పాటు చేస్తారని వివరించారు. ఎటువంటి పేపర్లు విద్యార్థులు తెచ్చుకొని అవసరం లేదు పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆకర్షణీయమైన ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ మండల పరిషత్ పురపాలక మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రజాభూమి సత్యసాయి, అనంతపురం

# ముదిగుబ్బ బీజేపీ అధ్యక్షులుగా అంజన్ రెడ్డి

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా అంజన్ రెడ్డిని ఎంపిక చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ తెలిపారు. శుక్రవారం ముదిగుబ్బ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని ఈదులపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి అంజన్ రెడ్డి ఎంపికపట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తూ పూలమాలలువేసి అభినందించారు. ఈసందర్భంగా అంజన్ రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతలపట్ల నిత్యం పార్టీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. ఎంపిక పట్ల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి, జిఎం శేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సోమల ప్రకాష్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, రామకృష్ణ, పెద్దన్న, రాము, ఎస్.బ్రాహ్మణపల్లి రమేష్ నాయుడు గడ్డంబిరెడ్డి, వెంగముని, ఈదులపల్లి జ్యోతిరెడ్డి, కృష్ణారెడ్డి, పోడారాలపల్లి సర్పంచ్ నాగభూషణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాభూమి, ముదిగుబ్బ



జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ముదిగుబ్బ మండలంలో మండల విద్యాశాఖ అధికారులు కే.వేమనారాయణ, జి.రమణప్పల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బాలికా విద్యా ఉద్యమానికి పునాదివేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న ఉత్తమ మహిళా ఉపాధ్యాయులు 22 మందిని ఎంపికచేసి స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అంద జేశారు. . ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి.

ప్రజా భూమి ,లేపాక్షి:



సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లేపాక్షి మండల సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులను ప్రతి ఒక్కరూ ఏక వచనంతో మాట్లాడుతూ తమను కించపరుస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు తమ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. అత్యవసర సమయాల్లో కూడా తమకు సెలవులు మంజూరు చేయక వ్యక్తిగత కట్టలకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జీతాల బిల్లులను కూడా సకాలంలో పెట్టడం లేదని వాపోయారు. పెన్షన్ల పంపిణీలో పలు సమస్యలు తమకు ఎదురవుతున్నాయని వాటిని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పై సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు ఎంపీడీవో నరసింహామూర్తిని కోరారు.

## రాగి పంట సాగు విస్తీర్ణం పెంపొందించాలి


ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్రామీణ ప్రాంతాల్లో రాగి పంట సాగు విస్తీర్ణాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు, బేవినహల్లి గ్రామాల్లో రాగి పంట విస్తీర్ణం పెంపుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగి పంట సాగులో నారుమడి తయారు చేసే విధానం, నారుశుద్ధి, విత్తన రకాలు, ఎరువుల యాజమాన్యం, పురుగు,తెగుళ్ల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా పండించిన రాగి పంటను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్వింటాల్ కనీస మద్దతు ధర రూ. 4290/- ఇచ్చి రైతు ఇంటి వద్దనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రవాణా , కూలీల ఖర్చులు, గోనే సంచులకు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, రైతు సేవాకేంద్ర సిబ్బంది రవి, హరికృష్ణ, రాజేష్, శరత్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించుకోండి
### -తాసిల్దార్ విజయ కుమారి

ప్రజాభూమి, రాప్తాడు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు ప్రజలకు తాసిల్దారు విజయ కుమారి సూచించారు శుక్రవారం స్థానిక నియోజకవర్గ కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ రైతులు ప్రజల వద్ద నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు .అనంతరం తాసిల్దార్ విజయ కుమారి మాట్లాడుతూ ఇళ్ల స్థలాల పై రాప్తాడు పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా సమస్యలు ఉన్నాయని కొన్నిచోట్ల డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగాయని వాటిపై సమగ్రంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే తిరుపాలు మండల కన్వీనర్ పంపు కొండప్ప, ఎంపీడీవో విజయ్ కుమారి, ఏవో శేఖర్ రెడ్డి వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

# గర్భవతులకు అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం

**ఏడాదికాలంగా 3600 మంది గర్భవతులకు పౌష్టికాహారం**
**గర్భవతులకు చీరలు పంపిణీ.**
**వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.**

ప్రజాభూమి, లేపాక్షి:





మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడాదికాలంగా గర్భవతులకు అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్, రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కరణం రమానందన్ పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నదానం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి రాజ్ కుమార్, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో రమానందన్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు వైద్య పరీక్షల అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రమానందన్ నేతృత్వంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీపీ వెంకటరత్నమ్మ, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, ఎంపీటీసీ ఈడిగ లలితమ్మలు కేక్ కట్ చేసి గర్భవతులకు పంపిణీ చేశారు. అనంతరం వారు రమానందన్ సహకారంతో 76 మంది గర్భవతులకు పసుపు, కుంకుమ, గాజులు, చీరలను అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, గర్భవతులు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన పిల్లలు కలుగుతారన్నారు. గర్భవతులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ అందజేస్తున్న పౌష్టికాహారం ఆరోగ్యకరంగా ఉందని అట్టి ఆహారాన్ని గర్భవతులు తీసుకోవాలని సూచించారు. రమామణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, గర్భవతులకు ఆహారాన్ని ప్రతి శుక్రవారం అందించాలని డాక్టర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది నన్ను కోరిన వెంటనే ఆనాటి నుండే గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నానని పేర్కొన్నారు. గర్భవతుల్లో మాతృత్వం నాకు గుర్తుకు వస్తోందన్నారు. తన తల్లి రమామణి జ్ఞాపకార్థం ఒక చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి ఆ సంస్థ ద్వారా ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. లేపాక్షి ఆలయ చైర్మన్ గా ఆలయ అభివృద్ధికి, పర్యాటకులను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నానన్నారు. తన జీవితకాలం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడమే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ దాదాపు 3600 మంది గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశానని తెలిపారు. అదేవిధంగా గర్భవతులకు సహకారం అందజేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సీతామహాలక్ష్మి, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ లతో పాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి
### -పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ పేపర్ల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్ సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లను వితరణగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన మోడల్ పేపర్లను యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిహెచ్ బాబు తదితరులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో ఉన్న 46 మంది విద్యార్థులకు ఈ మోడల్ పేపర్లను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు మోడల్ పేపర్లను బాగా చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ మోడల్ పేపర్ నుంచి ప్రతి ఏడాది 70 నుంచి 80శాతం ప్రశ్నలు వస్తున్నాయని, ఈ మోడల్ పేపర్ గ్రామీణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా విద్యార్థుల కోసం, అలాగే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రంగనాథ్, ముత్యాలప్ప, పి.బాబు, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విహారయాత్రకు ఎన్.ఎస్.పి.ఆర్ విద్యార్థినిలు
### -సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి


ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ మహిళా ఎన్.ఎస్.పి.ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలేకు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ, బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజం కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించిన ధైర్యశీలి సావిత్రిబాయి పూలే అంటూ కొనియాడారు. మహిళల విద్య కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అభ్యుదయ పథంలో ముందుకుసాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కళాశాల తరఫున హేమావతి, రత్నగిరి కోట ప్రాంతాలకు ఒకరోజు విహారయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు డాక్టర్ యశోదాదేవి, రవినాయక్, పార్వతి, సరస్వతి, భోజప్ప, సుబ్బరాయుడు, అశ్వర్థప్ప, కళావతి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి బాలికలలో ఆత్మస్థైర్యం నింపాలి

ప్రజా భూమి, లేపాక్షి:



నేటి ఆధునిక సమాజంలో కిశోరి బాలికలలో ఆత్మస్థైర్యం నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిడిపిఓ శాంతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి లోని ఉర్దూ ఉన్నత పాఠశాల సమావేశ భవనంలో కిశోరి వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహామూర్తి మాట్లాడుతూ, బాలికలను సొంత బిడ్డల్లాగా అక్క ,చెల్లెలగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల మధ్య ఉన్న బాలికల లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, ఆడపిల్లలను ఎవరూ చులకన భావంతో మాట్లాడరాదన్నారు. ఆడ జాతి లేకపోతే ప్రపంచమే లేదన్నారు. నేటి సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అందుకు పుట్టిన ప్రతి ఆడపిల్లకు తప్పనిసరిగా ఉన్నత స్థాయి చదువులను చదివించాలన్నారు. సిడిపిఓ శాంతి మాట్లాడుతూ, ఆడపిల్లలని చులకన చేసి చూడరాదన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్ననాటి నుండి బాలికలను చదివించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుపై ఉందని పేర్కొన్నారు. బాలికల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రధానంగా అంగన్వాడీ కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఆడపిల్లను అంగన్వాడీ కేంద్రానికి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిల చదువుల కోసం వేల కోట్ల ఠ ూ పా య ం ల న ు వెచ్చిస్తోందని ప్రతి ఒక్కరూ ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ కిశోరి బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికలు తమను తాము రక్షించుకునేందుకు వారిలో వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జయచంద్ర, పిఓ నాగలక్ష్మి, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, మంజుల, జయమ్మ లతోపాటు అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాభూమి, రాప్తాడు



మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయకుమారి, సర్పంచ్ సాకే తిరుపాల్, మండల కన్వీనర్ పంపుకొండప్ప శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లను విస్తృతం చేసేందుకు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు మండల కేంద్రానికి రైతులు ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని అదేవిధంగా ఆటోనగర్లో కార్మికులు , వాహనాల మరమ్మత్తులకు వచ్చే డ్రైవర్లు వచ్చి వెళుతుంటారని వారందరికీ అన్న క్యాంటీన్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు రాప్తాడు మండల కేంద్రంలో గ్రామ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ స్థలం ఉన్నదని అందులో అన్న క్యాంటీన్ నిర్వహించేందుకు అణువుగా ఉంటుందని అధికారులు నాయకులు తెలిపారు ప్రభుత్వానికి నివేదికలు పంపి త్వరలోనే అన్న క్యాంటీన్ నిర్వహణకు ఏర్పాటు చేస్తామని అన్నారు.

## ప్రజాభూమి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము







స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ప్రజాభూమి తెలుగు దినపత్రిక ఆంగ్ల సంవత్సర క్యాలెండర్-2025 ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలకు తమ పత్రిక ప్రచారం కల్పిస్తున్నదని ఎడిటర్ కే. పురుషోత్తమ కుమార్ (కేపీ.కుమార్) కలెక్టర్ దృష్టి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ తెలుగులో పేపర్ పేరును చదివి ఆవిష్కరించారు. అలాగే, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి డిఐపిఆర్ఓ గురుస్వామి చెట్టి, డివిజినల్ పి ఆర్ ఓ పోమర్ రమేష్ తో కలిసి ప్రజాభూమి దినపత్రికలు స్థానిక డిపిఆర్ఓ కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేపర్ పురోభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, వైసిపి రాయలసీమ యువ నాయకుడు వెన్నపూస రవీంద్రారెడ్డి సంయుక్తంగా తమ నివాసంలో పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా పత్రిక పురోగతి సాధిస్తున్నదని, మరింత పురోభివృద్ధిని సాధించి పాఠకులకు చేరువై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక అనంతపురం ఎడిషన్ ఎడిటర్ కే.పురుషోత్తం కుమార్ (కేపీ.కుమార్), బ్యూరో ఇంచార్జ్ డి రాజా హున్నూర్, సీనియర్ పాత్రికేయులు కుళ్లాయప్ప పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677